విశాలాంధ్ర



ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

ఆదివారం 10 నవంబరు 2024 8 పేజీలు

విద్యారంగ పరిరక్షణకు సమరశీల పోరాటాలు

ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. శివారెడ్డి

ఘనంగా ఏఐఎస్ఎఫ్ ఏలూరు జిల్లా ప్రథమ మహాసభ

విశాలాంధ్ర-ఏలూరు: ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె. శివారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం ఏఐఎస్ఎఫ్ ఏలూరు జిల్లా ప్రథమ మహాసభ డి. శివకుమార్ అధ్యక్షతన జరిగింది. తొలుత ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నుండి ఆర్ఆర్ పేట, మున్సిపల్ పార్కు నుండి ఏఐఎస్ఎఫ్ ప్రథమ మహాసభ సభ ప్రాంగణం స్ఫూర్తి భవన్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం సిపిఐ ఏలూరు జిల్లా కార్యాలయం స్ఫూర్తి భవనం వద్ద ఏఐఎస్ఎఫ్ పతాకాన్ని ఏలూరు జిల్లా మాజీ కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య ఆవిష్కరించారు. అనంతరం జరిగిన ఏఐఎస్ఎఫ్ ప్రథమ మహాసభలో కె.శివారెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యను కాషాయీకరణ, కార్పొరేటీకరణ, ప్రైవేటీకరణ చేయడానికి ప్రయత్నిస్తున్నదని విమర్శించారు. నూతన విద్యా విధానం పేరుతో అమలు చేస్తున్న విధానాల వల్ల రాష్ట్రంలో, దేశంలో 25 లక్షల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు, ఉన్నత పాఠశాలలు మూత వేయడానికి కుట్ర పన్నుతున్నదని అన్నారు. ఈ కారణంగా నూతన విద్యా విధానాన్ని ఏఐఎస్ఎఫ్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. సీట్ల కోత కారణంగా కేంద్ర విశ్వవిద్యాలయాలలో పేద విద్యార్థులు విశ్వవిద్యాలయ చదువుకు దూరమయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

కూటమి ప్రభుత్వం తల్లికి వందనం కార్యక్రమం అమలు చేయకుండా మద్యం పేరుతో నాన్నకు ఇంధనం కార్యక్రమం మాత్రం ▶మిగతా 2లో..

రీచ్‌లలో అధికంగా వసూలు చేస్తే ఫిర్యాదు చేయండి

విశాలాంధ్ర - నిడదవోలు : ఇసుక ర్యాంపుల్లో త్రవ్వకం చార్జీలు మినహా అధికంగా వసూలు చేస్తే జిల్లా అధికారులకు ఫిర్యాదు చేయవచ్చునని కలెక్టర్ పి. ప్రశాంతి వినియోగదారులకు తెలిపారు. కొవ్వూరు డివిజన్ పరిధిలో ఇసుక రీచ్‌లను జిల్లా కలెక్టర్ ప్రశాంతి, జెసి ఎస్. చిన్న రాముడు, కొవ్వూరు ఆర్డీఓ రాణి సుస్మిత, మైన్స్ ఏడీ భూషణ్ రెడ్డి ఇతర అధికారులు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. నిడదవోలు మండలం ▶మిగతా 2లో..

అందుబాటులో ఉచిత ఇసుక

కలెక్టర్ చదలవాడ నాగరాణి

విశాలాంధ్ర -భీమవరం: ఉచిత ఇసుకను వినియోగదారులకు మరింత చేరువు చేయడమే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్నట్లు కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. శనివారం కలెక్టరేట్ వశిష్ట కాన్ఫరెన్స్ హాల్లో కలెక్టర్ ఆర్డీఓలు, జిల్లాలోని తహశీల్దారులు, రవాణాశాఖతో సమావేశమై వినియోగదారుడు తక్కువ ధరకు ఇసుకను పొందేందుకు చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇసుక అందుబాటులో లేదు, ఇసుక కారణంగా ఇబ్బంది ▶మిగతా 2లో..

రైతాంగం, కార్మిక డిమాండ్ల పరిష్కారానికి

ఐక్య ఉద్యమం

- 26న ఏలూరు కలెక్టరేట్ ముందు మహాధర్నా
- రైతు, కార్మిక, ప్రజాసంఘాల జిల్లా సన్నాహక సమావేశం పిలుపు

విశాలాంధ్ర - ఏలూరు: ఈనెల 26 రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా రైతాంగం,కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు హెచ్చరిక నోటీసులు జారీ చేస్తూ కలెక్టరేట్ ముందు మహాధర్నా నిర్వహించాలని సంయుక్త కిసాన్ మోర్చా, కేంద్ర కార్మిక సంఘాల ఐక్య వేదిక జిల్లా సన్నాహక సమావేశం పిలుపునిచ్చింది. శనివారం ఏలూరులోని సిఐటియు జిల్లా కార్యాలయంలో చలో కలెక్టరేట్ మహాధర్నా విజయవంతం కోరుతూ సంయుక్త కిసాన్ మోర్చా, కేంద్ర కార్మిక సంఘాల ఐక్యవేదిక జిల్లా సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.శ్రీనివాస్, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్. లింగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి ▶మిగతా 2లో..

అస్తవ్యస్తంగా జాతీయ రహదారి విస్తరణ పనులు

- పట్టించుకోని అధికారులు
- కొరవడిన పర్యవేక్షణ
- ఇబ్బందులుపడుతున్న వాహనదారులు

విశాలాంధ్ర - కైకలూరు : పామర్రు - దిగమర్రు జాతీయ రహదారి విస్తరణ పనుల్లో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం, అధికారుల పర్యవేక్షణ కొరవడటం వాహన దారులకు ప్రాణ సంకటంగా మారింది. ప్రతినిత్యం రద్దీగా ఉండే రోడ్డు అస్తవ్యస్తంగా మారడంతో పాటు దుమ్ము, ధూళితో ఇబ్బందులు పడుతున్నామని ప్రయాణీకులతోపాటు పరిసర గ్రామాల ప్రజలు వాపోతున్నారు. మండలంలోని సింగపురం నుండి భుజబలపట్టణం చివరి వరకు సంవత్సరం క్రితం జాతీయ రహదారి విస్తరణ పనులు ప్రారంభం చేసారు. పనులు పూర్తి చేయకుండా కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో పనులు సగంలో ఆపేసారు. ఈ రోడ్డు మార్గంలో ప్రతినిత్యం వందల సంఖ్యలో భారీ వాహనాలు వెళుతుంటాయి. దీంతోపాటు ఇటీవల కురిసిన వర్షాలకు ఈ రోడ్డు పూర్తిగా పాడైపోయి అడుగడుగునా గుంతలు పడి ప్రయాణీకులకు నరక ప్రాయంగా మారినా ఆర్ అండ్ బి అధికారుల్లో చలనం లేదు. భుజబల పట్టణం గ్రామంలో ఎన్‌హెచ్ రోడ్డును ఆనుకుని గవర్న మెంట్ హైస్కూల్ కూడా ఉంది. అటు వాహనదారులకు, విద్యార్థులకు ఈ మార్గం గుండా వెళ్లాలంటే పలు ఇబ్బందులు పడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. సంవత్సరం నుండి సింగాపురం నుండి భుజబలపట్టణం గ్రామం చివరి వరకు రోడ్డు మరమత్తులు చేపట్టారు. అప్పటి నుండి ఆర్అండ్‌బి అధికారుల నిర్లక్ష్యమో తెలియదు కానీ ప్రజలు,వాహనదారుల అవస్థలు అన్నీ ఇన్నీ కావని గత ప్రభుత్వం నుండి చేపడుతున్నా రెండు కిలోమీటర్లు వెయ్యలేదని తెలిపారు. రోడ్డు నిర్మాణం చేయలేనప్పుడు కాంట్రాక్టర్ పనులు ఎందుకు ప్రారంభం చేశారని వాహనదారుల వాపోతున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి పలువురు కోరుతున్నారు.

కాపు కాసిన వారినే కాటు వేస్తారా!

కూటమి ప్రభుత్వ తీరుపై కస్సుమంటున్న కాపులు

విశాలాంధ్ర - అమలాపురం : ప్రస్తుత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ముఖం చూసి తెలుగుదేశం పార్టీకి గుడ్డిగా మద్దతు నిచ్చిన కాపు పోలీసు అధికారులు, వివిధ శాఖల్లో పలు హోదాల్లో పనిచేసిన కాపు ఉద్యోగుల పరిస్థితి కుడితిలో పడ్డ ఎలుక చందాన మారిందని ఆ సామాజిక వర్గ నాయకులు పేర్కొంటున్నారు. గత వైకాపా ప్రభుత్వంలో పూర్తిగా పక్కన పెట్టేయబడ్డ కాపు ఉద్యోగులు ప్రాధాన్యత లేని పోస్టుల్లో నలిగిపోయారని కూటమి ప్రభుత్వం వస్తే కనీసం ఊరట కలిగే పోస్టులు అయినా దక్కుతాయని ఆశించి కాపు పోలీసు, వివిధ శాఖల్లో ఉద్యోగులు ▶మిగతా 2లో..

హెల్పింగ్ హ్యాండ్స్ సేవలు అమోఘం

విశాలాంధ్ర - కామవరపుకోట: శ్రీ వీరభద్ర హెల్పింగ్ హ్యాండ్స్ సేవలు అమోఘమని ఎన్నారై పారేపల్లి సతీష్ కుమార్ అన్నారు. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని, పారేపల్లి సతీష్ కుమార్, ముంద్రు అశోక్ బాబుల ఆధ్వర్యంలో హెల్పింగ్ హ్యాండ్ సంస్థ ద్వారా ఆసరా లేని

వృద్ధులకు,వికలాంగులకు శని, ఆదివారాలు రెండు రోజులపాటు అన్నదాన కార్యక్రమం చేపట్టడానికి ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా ఎన్నారై సతీష్ కుమార్ మాట్లాడుతూ హెల్పింగ్ హాండ్ సంస్థ చేపట్టిన ఈ బృహత్తర కార్యక్రమంలో తమను భాగస్వాములు చేయటం సంతోషకరంగా ఉందన్నారు. హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థకు తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. హెల్పింగ్ హాండ్స్ సంస్థ చైర్మన్ కడిపి పాపారావు చేతుల మీదుగా భోజన పొట్లాలు అందజేశారు.

చట్టాలపై అవగాహన తప్పనిసరి

విశాలాంధ్ర - కైకలూరు : చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ వి.వి.ఎన్.వీ.లక్ష్మి తెలిపారు. కైకలూరు మండలంలోని శ్యామలాంబపురం పంచాయతీ పరిధిలో మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం జాతీయ

సేవల దినోత్సవం సందర్భంగా చట్టాలపై అవగాహన సదస్సును ఏర్పాటు చేస ఆ పంచాయతీ పరిధిలోని ప్రజలకు అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముందుగా సమస్య వచ్చినప్పుడు ఆ సమస్యను గ్రామాలలోని పెద్దల ద్వారా పరిష్కరించే విధంగా సహకరించి కృషి చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్లకు కోర్టులకు రావటం వల్ల సమయం డబ్బు వృధా అయ్యి ఆర్థికంగా కుటుంబాలు దెబ్బతింటాయని మనకి ఏ సమస్య వచ్చిన ముందుగా పెద్దల ద్వారా పరిష్కరించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కైకలూరు ప్యానల్ న్యాయవాదులు పి.పవన్ కాంత్, రమాపార్వతి, శ్యామలాంబపురం సర్పంచ్, పంచాయతీ ఆఫీస్ సిబ్బంది, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ వారు, పి ఎల్ వి ఎస్ తదితరులు పాల్గొన్నారు.

అగ్ని బాధిత కుటుంబానికి రఘురామ్ అండ

– తక్షణసాయంగా రూ.10 వేలు అందజేత

– రేకులు, సిమ్మెంట్ ఇస్తామని హామీ

విశాలాంధ్ర-తాడేపల్లిగూడెంరూరల్ : తాడేపల్లిగూడెం మండలం కొండ్రుపోలు గ్రామంలో 6 తేదీన జరిగిన అగ్ని ప్రమాద ప్రదేశాన్ని వైఎస్ఆర్సిపి రాష్ట్ర రైతు విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డీ రఘురాం నాయుడు పరిశీలిం చారు.

ప్రమాదంలో సర్వం కోల్పోయిన జాలపర్తి రాజు కుటుంబ సభ్యులను పరామర్శించారు. తక్షణసాయంగా 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఇంటి నిర్మాణానికి కావలసిన సిమెంట్, ఐరన్ రేకులు అందిస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వడ్డీ రఘురామ్ మాట్లాడుతూ కూలి పని చేసుకుంటూ జీవిస్తున్న సామాన్య కుటుంబంలో ఇలాంటి ప్రమాదం జరగడం బాధాకరమని అన్నారు. విద్యుత్ అధికారులు నిరుపేదలుండే ప్రదేశాల్లో పరిశీలించి ఇలాంటి ప్రమాదాలు జరగకుండా చూడాలన్నారు. రాజకీయాలకతీతంగా అగ్ని బాధిత కుటుంబానికి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ముత్యాల ఆంజ నేయులు, మకరాజు సతీష్, మాకిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, రెడ్డి రమేష్, ఎంపీటీసీలు మార్లపూడి సుబ్బారావు, దరపురెడ్డి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

కాటువేస్తారా! (1వ పేజీ తరువాయి)

వారి కుటుంబాలు కూటమి అభ్యర్థుల్ని ఘనమైన మెజారిటీలతో గెలిపిస్తే గతంకన్నా తీసికట్టుగా వున్న ఉద్యోగుల్ని తీసేసి ఎలాంటి పోస్టులు ఇవ్వకుండా పక్కన పడేశారని పలువురు కాపు నాయకులు తీవ్ర ఆందోళన చెందుతూ కూటమి ప్రభుత్వంపై మండిపడుతున్నారు. పోలీసు శాఖలో ఏలూరు రేంజి పరిధిలో పూర్తిగా ఒక సామాజికవర్గం వారే పెత్తనం సాగుతోందని వారిని కాదన్న వారికి ఎలాంటి పోస్టింగ్ ఇవ్వకుండా వేకెన్సీ రిజర్వ్‌లో అనేక మందిని నెట్టేసి మగ్గదీస్తున్నారని వారు ఆందోళన చెందుతున్నారు. ఎక్కడైనా దారితప్పి ఒకటి అరా మంచి పోస్టింగ్ పడినా వారిని ఎలా అక్కడ నుండి తప్పిద్దామా అని కుట్రలు చేస్తూ కుల ముద్ర వేసి తప్పుడు ఫిర్యాదులు చేస్తూ ఎలాగైనా పోస్టుల నుండి తప్పించి వేకెన్సీ రిజర్వ్‌లో పెట్టే వరకూ వేధిస్తున్నారని పలువురు కాపు పోలీసు అధికారులు కన్నీటి పర్యంతం అవుతున్నారు. ఒక వర్గం అధికారులు రాజకీయ నాయకులు చేస్తున్న వేధింపులు భరించలేక కాపు పోలీసులు సతమతమవుతున్నారు. నిన్నటి వరకూ కాపుల్ని వ్యతిరేకించిన వైకాపా ప్రభుత్వ వేధింపులు నేడు కోరి తెచ్చుకున్న కూటమి ప్రభుత్వం కొరివి పెడుతోందని కాపు ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు. దీనిపై పలువురు ఉద్యోగులు కాపు కులపెద్దల వద్ద పంచాయతీ పెట్టి కూటమి వల్ల ఒక కుల ప్రజాప్రతి నిధులు, ఉన్నతాధికారులు కాపు ఉద్యోగుల్ని రాచి రంపాన పెడుతున్నారని ఆవేదన చెందినట్లు సమాచారం. దీనిని సీరియస్‌గా తీసుకున్న కాకలు తీరిన కాపు నాయకులు తాడో పేడో తేల్చుకునేందుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వద్ద ఫిర్యాదు చేయడానికి సన్నద్ధమవుతున్నారు. కాపునాడు సీనియర్ నాయకుడు త్సవటపల్లి నాగభూషణం నాయకత్వంలో ఒక ప్రతినిధి బృందం ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను కలిసి కాపు పోలీసు ఉద్యోగులు, ఇతర శాఖల కాపు ఉద్యోగులకు జరుగుతున్న అన్యాయం వివరించేందుకు సిద్ధమవుతున్నారు.

ఐక్య ఉద్యమం

(1వ పేజీ తరువాయి)

డి.ఎన్.వి.డి ప్రసాద్, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా నాయకులు రాజనాల రామ్మోహన రావు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస డాంగే, జిల్లా ప్రధాన కార్యదర్శి కె.బుచ్చిబాబు, ఏఐకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు డి.రంగనాథం, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి రాయంకుల లక్ష్మణరావు, బి కే యం యు జిల్లా కార్యదర్శి కె.వసంతరావు, ఆదివాసి భారత మహాసభ రాష్ట్ర కార్యదర్శి ఎం.రామన్న మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగానికి, కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదన్నారు. కార్పొరేట్ కంపెనీలకు లాభాలు కట్టబెట్టేందుకు రైతాంగం, కార్మికులు, ప్రజలపై భారాలు వేస్తున్నారని విమర్శించారు. గత పది ఏళ్ల కాలంలో మోడీ ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు రూ.14.65 లక్షల కోట్లు మాఫీ చేశారని ఆత్మహత్యలు చేసుకుంటున్న రైతాంగానికి ఒక్క పైసా కూడా మాఫీ చేయలేదని చెప్పారు. ఈ మహా ధర్నా జయప్రదం కోరుతూ జిల్లా వ్యాప్తంగా ఈనెల 15 నుండి 24 వరకు గ్రామ గ్రామాన విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు గుత్తికొండ వెంకట కృష్ణారావు, కట్టా భాస్కరరావు,ఘంటా పాపారావు,కోనా శ్రీనివాసరావు,చేనేత కార్మిక సంఘం నాయకులు కడుపు కన్నయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు నారపల్లి రమణరావు, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు జి.గోపి, ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ నాయకులు కట్టా సత్యనారాయణ, ఎల్ఐసి ఏజెంట్స్ యూనియన్ నాయకులు కనకారావు, నవ్యాంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కె. సుందర రావు, ఆదివాసి భారత్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు ఎం. రామిరెడ్డి, ఏఐటీయూసీ నాయకులు ఎ. అప్పల రాజు, పి.రామకృష్ణా రావు, బికేఎంయు నాయకులు బుగ్గల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత ఇసుక (1వ పేజీ తరువాయి)

పడుతున్నాం అనేది జిల్లాలో ఎక్కడ వినిపించకూడదని, దీనికి అవసరమైన పటిష్ట చర్యలను ఇప్పటికే జిల్లా యంత్రాంగం చేపట్టిందన్నారు. మండల రెవిన్యూ అధికారులు మరింత శ్రద్ధ పెట్టి జిల్లా యంత్రాంగం సూచించిన విధానాన్ని కచ్చితంగా అమలు అయ్యేలా పూర్తిస్థాయి పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. జిల్లాలోని ఇసుక వినియోగదా రులు అధిక రవాణా చార్జీలు చెల్లించి ఇబ్బంది పడవలసిన అవసరం లేదని, జిల్లా కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన ఇసుక ఫెసిలిటేషన్ సెంటర్ నెంబర్లకు 93914 45753, 86682 91997, 81869 39223, 95501 75144, 80991 99883, 91820 37274 లకు ఫోన్ చేసి వాహనాన్ని ఇసుక రవాణాకు పొందవచ్చునని తెలిపారు. సంబంధిత వాహనంలో వినియోగదారుడు నేరుగా రీచ్ కు చేరుకుని ఆధార్ కార్డు ద్వారా ఉచిత ఇసుకను లోడింగ్ చార్జీలతో పొందవచ్చునని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

ఫిర్యాదు చేయండి

(1వ పేజీ తరువాయి)

జీడిగుంట గ్రామంలో జాయింట్ కలెక్టర్ చిన్న రాముడు నిడదవోలు తహశీల్దార్ నాగరాజు నాయక్, తదితరులు ఇసుక ఓపెన్ రీచ్ పాయింట్‌ను పరిశీలించారు. పలు రీచ్ పాయింట్ వద్ద త్రవ్వకాలను పరిశీలించిన అనంతరం వినియోగదారుల తో కలెక్టరు ప్రశాంతి ముఖాముఖి మాట్లాడారు. రీచ్‌లలో వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్య లతో పాటు ట్రాక్టర్ అద్దె వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రశాంతి మాట్లాడుతూఎట్టి పరిస్థితుల్లోనూ త్రవ్వకం చార్జీలు మినహా ఎక్కువ మొత్తం డిమాండ్ చేస్తే జిల్లా యంత్రాంగంకు లేదా కలెక్టరేట్, ఆర్డీవో కార్యాలయంలో ఫిర్యాదు చెయ్యాలన్నారు. ప్రజలు అవసరాలకు అనుగుణంగా డిజిటిలేషన్ పాయింట్స్, ఓపెన్ రీచ్ లు అందుబాటు లోకి తీసుకువచ్చినట్టు జెసి చిన్న రాముడు తెలిపారు.

పోరాటాలు (1వ పేజీ తరువాయి)

తక్షణం అమలు చేసి ప్రభుత్వ ఆదాయాన్ని పెంచుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఏఐ ఎస్ఎఫ్ రాష్ట్ర కోశాధికారి ఎం. సాయి కుమార్ మాట్లాడుతూ పాలకులు విద్యా రంగానికి తూట్లు పొడుస్తూ కార్పొరేటర్ రంగానికి ఊడిగం చేస్తున్నారని విమర్శించారు. ఏఐఎస్ఎఫ్ విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు పోరాడుతుందన్నారు. ఏఐవైఎఫ్ జిల్లా మాజీ కార్యదర్శి, సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ విద్యార్థులు సమస్యలపై చదువుతూ పోరాడాలని, చదువు కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డి.శివకుమార్, యర్రా మధు, నాని,అశోక్ కుమార్, లోకేశ్వరి, లావణ్య, రాజ్యలక్ష్మి, శాంతి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మవిశ్వాసమే ఆయుధం

విశాలాంధ్ర - తాడేపల్లిగూడెం : జీవితంలో ఎన్ని సమస్యలు ఎదురైనా ఆత్మవిశ్వాసమే ఆయుధంగా ముందుకు సాగాలని విశాఖపట్నానికి చెందిన ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ బి.రవికాంత్ విద్యార్థులకు సూచించారు.

ఏపీ నిట్ ఇంచార్జ్ డైరెక్టర్ ఆచార్యులు, డాక్టర్ ఎన్.వి.రమణారావు, రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో డీన్ స్టూడెంట్స్ వెల్ఫేర్ డాక్టర్ జీవి వీరేష్ కుమార్ పర్యవేక్షణలో రెండు రోజులపాటు నిర్వహించనున్న మీట్ యువర్ కౌన్సిలర్ కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో డాక్టర్ రవికాంత్ మాట్లాడుతూ ప్రస్తుత జీవన విధానంలో చోటుచేసుకుంటున్న ఎన్నో మార్పులతోపాటు చదువు, పరీక్షల కారణంగా కొంత మంది విద్యార్థులు తీవ్రఒత్తిడి, గందరగోళానికి గురై మానసిక కుంగు బాటుకు గురవుతున్నారని తెలిపారు జీవితంలో ఎదురయ్యే సవాళ్ళు, సమస్యలను అధిగమించడానికి అవసరమైన మనోధైర్యాన్ని స్తుందని వివరించారు. విద్యార్థుల వ్యక్తిగత, వృత్తికి సంబంధించిన సమస్యలపై విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు.

బెల్ట్ షాపుపై దాడి

విశాలాంధ్ర-లింగపాలెం: వేములపల్లిలో బెల్ట్ షాపు ద్వారా మద్యం విక్రయిస్తున్న దుకాణంపై ధర్మాజీగూడెం ఎస్ఐ దాడి చేశారు. ఈ దాడిలో 43 మద్యం క్వార్టర్ సీసాలను స్వాధీనం చేసుకున్నారు. మద్యం విక్రయిస్తున్న రాంబాబు పై కేసు నమోదు చేశారు.

దళిత సేన సమావేశం

విశాలాంధ్ర-లింగపాలెం: ఏలూరు జిల్లా దళిత సేన అధ్యక్షునిగా నియమితులైన సింగగూడెంకు చెందిన సికాకొల్లు స్టాలిన్‌ను దళిత సేన వ్యవస్థాప కులు జుజ్జువరపు

రవి ప్రకాష్ సన్మానించారు. సింగ గూడెంలో దళిత సేన సమావేశం జరిగింది. సమావేశానికి జిల్లా కార్యదర్శి ఎల్.చంటి అధ్యక్షత వహించారు. సమావేశంలో ఎస్సీ, ఎస్టీ,బీసీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని నాయకులు తెలిపారు.

బెల్ట్ షాపు నిర్వాహకురాలి అరెస్ట్

విశాలాంధ్ర - కలిదిండి: అక్రమంగా బెల్ట్ షాప్ నిర్వహిస్తున్న మహిళను అరెస్టు చేసినట్లు ఎస్సై వి. వెంకటేశ్వరరావు తెలిపారు. శనివారం మండలంలోని కొండంగి గ్రామ పంచాయతీ శివారు పల్లిపాలెం లో ఎంపీయుపి స్కూల్ రోడ్డు వద్ద నిబంధనలకు విరుద్ధంగా, అక్రమంగా మద్యం సీసాలు అమ్ముతున్న రేవు వరలక్ష్మి నుంచి 7 ఏసీ బ్లాక్ విస్కీ క్వార్టర్ మద్యం సీసాలను స్వాధీన పర్చుకుని ఆమె పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మండలం లో ఎవరైనా బెల్టు షాపులు నడిపినా, అక్రమంగా మద్యం అమ్మకాలు చేసినా వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఉపాధ్యాయ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర- భీమవరం టౌన్ : పశ్చిమ గోదావరి జిల్లా (భీమవరం)లోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి - శ్రీ కోట్ల వెంకట్రామయ్య బాలికోన్నత పాఠశాల (ఎయిడెడ్), పెనుగొండ మండలంలో ఖాళీగా ఉన్న ఎయిడెడ్ ఉపాధ్యాయుల పోస్టులకు 3 సంవత్సరములకు కాంట్రాక్ట్ పద్ధతిపై తాత్కాలికంగా పనిచేసేందుకు దరఖాస్తులు కోరుతున్నారు. స్కూల్ అసిస్టెంట్ గణితం-1, బయోలాజీ -1, హ్యూమానిటీస్ -1, గ్రేడ్ 1 తెలుగు -1 వ్యాయామ ఉపాధ్యాయు లు -1 - సెకండరీ గ్రేడ్ - 2 ఉపాధ్యాయులు గా పనిచేసేందుకు దరఖాస్తు చేసుకునేందుకు చివరి తేదీని నవంబర్ 11, వరకు పొడిగించినట్టు జిల్లా విద్యాశాఖ అధికారి ఇవిఏఎన్ ఎస్ ఎస్ బి ఎల్ నారాయణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సదరు పోస్టులకు అర్హత కలిగిన మహిళా అభ్యర్థులు శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి - శ్రీ కోట్ల వెంకట్రామయ్య బాలికోన్నత పాఠశాల (ఎయిడెడ్), మెయిన్ రోడ్డు, పెనుగొండ మండలం వారికి వ్యక్తిగతంగా తమ దరఖాస్తులు అందజేయాలన్నారు.

ఏఐఎస్ఎఫ్ జిల్లా మహాసభకు తరలి వెళ్లిన విద్యార్థులు

విశాలాంధ్ర-చింతలపూడి: ఏలూరులో జరుగుతున్న అఖిల భారత విద్యార్థి సమాఖ్య(ఏఐఎస్ఎఫ్)జిల్లా ప్రథమ మహాసభకు చింతలపూడి పట్టణ విద్యార్థులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నాయకులు టి. వినయ్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై

మహాసభలో చర్చించి వాటిపై పోరాట కార్యక్రమాన్ని రూపొందిస్తారన్నారు. విద్యారంగానికి కేంద్ర బడ్జెట్లో 10శాతం నిధులు, రాష్ట్ర బడ్జెట్లో 30శాతం నిధులు కేటాయించాలని, కొఠారి కమిషన్ చెబుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్య పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ అన్ని సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తామని ఆయన తెలిపారు. మహాసభకు వెళ్లిన వారిలో సిహెచ్ మణికంఠ, వై. సాయి సీతారాం, ఎస్. వెంకట సాయి, డి. అశోక్, ఇ. సమీర్, ఇ. సుమిత్, ఏఐవైఎఫ్ జిల్లా కో కన్వీనర్ తొర్లపాటి రాజు తదితరులు ఉన్నారు.

నూజివీడు ట్రిపుల్ ఐటీకి సిఎస్ఆర్ నిధులు రూ.12.17 కోట్లు మంజూరు చేయండి

విశాలాంధ్ర ప్రతినిధి - ఏలూరు : జిల్లాలోని ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని నూజివీడు ట్రిపుల్ ఐటీ కళాశాల ప్రయోగశాలల్లో పరికరాలు సమకూర్చుకునేందుకు ఎన్టిపిసి నుంచి సిఎస్ఆర్

నిధులు (కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధులు) రూ. 12,17,39,355 కోట్లు మంజూరు చేయాలని నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ గురుదీప్ సింగ్‌కు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు డిల్లీలోని స్కోప్ కాంప్లెక్స్ కార్యాలయంలో ఆయనను ఎంపీ మహేష్ శనివారం కలిసి వినతిపత్రం అందజేశారు. నూజివీడు ట్రిపుల్ ఐటీ కళాశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై తాను సెప్టెంబరు 13న సందర్శించిన సమయంలో విద్యార్థులు పలు సమస్యలను తన దృష్టికి తీసుకువచ్చారని, వాటిలో ముఖ్యంగా కాలం చెల్లిన అకడమిక్ లేబొరేటరీలు పనిచేయక పోవడంతో అవస్థలు పడుతున్నామని విద్యార్థులు తన వద్ద ప్రస్తావించారని ఎంపీ అన్నారు. అన్ని విభాగాలకు కలిపి రాజీవ్ గాంధీ యూనివర్శిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ (ఆర్జీయుకెటి), నూజివీడు ట్రిపుల్ ఐటీ ప్రయోగశాలల్లో పరికరాలను సమకూర్చడానికి రూ. 12,17,39,355 మంజూరు చేయాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కోరారు. ఈ విషయంపై గురు దీప్ సింగ్ సానుకూలంగా స్పందించారని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు.

క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్‌గా వేగేశ్న కనకరాజు సూరి

విశాలాంధ్ర- ఉండి : ఆంధ్రప్రదేశ్ క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ గా పాందువ్వ గ్రామ ముద్దుబిడ్డ అవ్వ వేగేశ్న సూర్యనారాయణ రాజు(కనకరాజు సూరి) నియమితులయ్యారు. కనకరాజు సూరి ఉండి రూరల్ బ్యాంక్ అధ్యక్షులుగా జనసేన పార్టీ ఉండి నియోజకవర్గ ఇన్చార్జిగా జనసేన పార్టీ పీఏసీ సభ్యులుగా డిఎన్ఆర్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ వంటి పదవులను అలంకరించి ఆ పదవులకు వన్నె తెచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆయన చతురతను, చాణిక్యతను, ప్రజల ఆదరణను గుర్తించి ఆయనకు క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇచ్చి సత్కరించింది. కార్పొరేషన్ చైర్మన్ కనకరాజు సూరికి జనసేన, బిజెపి, తెలుగుదేశం, నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తన క్యాంప్ కార్యాలయానికి తరలివచ్చి దుస్సాలువ, మెమెంటో, పూల బొకేలతో శనివారం ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.

రైతాంగం ఉద్యమించాలి

సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య

విశాలాంధ్ర-చింతలపూడి: కారుమూడి సత్యనారాయణ రెడ్డి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలంటే రైతాంగ 3 వ్యవసాయ నల్ల చట్టాలను రద్దు చేయించేంతవరకు పోరాటమే మార్గంగా రైతాంగం ఉద్యమించాలని సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య పిలుపు నిచ్చారు. శనివారం ఎర్రగుంటపల్లి గ్రామంలో సత్యనారాయణ రెడ్డి 28వ వర్ధంతి సభ పి. సోమశేఖర్ అధ్యక్షతన జరిగింది. ఈ సభలో కృష్ణ చైతన్య మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధులు తెలంగాణ సాయుధ పోరాట యోధులు చింతలపూడి ఏరియా కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత కారుమూడి సత్యనారాయణ రెడ్డి జీవితం ఆదర్శమన్నారు. రైతాంగం వ్యవసాయ కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాడే వారిని పార్టీ నిషేధించిన సమయంలో ఆయనను అరెస్టు చేసి కడలూరు జైల్లో నిర్బంధించారని తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాటంలో పోతునూరు గ్రామంలో కొరియర్‌గా పనిచేశారన్నారు. చింతలపూడి ప్రాంతంలో 1941 వ సంవత్సరంలో కమ్యూనిస్టు పార్టీ

నిర్మాణంలో ప్రముఖ పాత్ర పోషించారని, గ్రామ అభివృద్ధికి ఆయన ఎంతో పాటుపడేవారన్నారు.

ఈ వర్ధంతి సభలో సిపిఐ మండల కార్యదర్శి కంచర్ల గురవయ్య, సహాయ కార్యదర్శి తోర్లపాటి బాబు, జంగా రామచంద్రారెడ్డి ,దొంతా కృష్ణ, మండల ఉపాధ్యక్షురాలు వరలక్ష్మి, శాఖ సభ్యులు పుల్లూరి శ్రీరామా చారి,తలారి గంగరాజు,కొల్లి వీర వెంకటరెడ్డి, మాపూరు ముత్తారెడ్డి, రామారావు, తదితరులు పాల్గొన్నారు.

నేడు మొగుళ్లపు వీరన్న 35వ వర్ధంతి

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం: భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు, జంగారెడ్డిగూడెం ఏరియా హాస్పిటల్ స్థలదాత మొగళ్ళపు వీరన్న 35వ వర్ధంతి ఆదివారం జంగారెడ్డిగూడెం పట్టణంలో సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్టు సీపీఐ జంగారెడ్డిగూడెం మండల కార్యదర్శి జంపన వెంకటరమణ రాజు తెలిపారు. సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య ఈ కార్యక్రమానికి హాజరవుతున్నారని, పార్టీ శ్రేణులు , ఏఐటీయూసీ అనుబంధసంఘ కార్మికులు ఉదయం ఎనిమిది గంటలకు మొగళ్ళపు వీరన్న విగ్రహం వద్దకు వచ్చి జయప్రదం చేయాలని ఆయన కోరారు.

ఏర్పాట్లు

భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ నాయకులు జంగారెడ్డిగూడెం ఏరియా హాస్పిటల్ స్థల దాత ,పేదల ఇళ్లు నిర్మాణ స్థలదాత మొగళ్ళపు వీరన్న 35వ వర్ధంతి ఆదివారం జంగారెడ్డిగూడెం పట్టణంలో సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేశారు. వీరన్న 1909 సంవత్సరం జనవరి 2వతేదీన పశ్చిమ గోదావరి జిల్లా ఉంగ్రాజ వరం మండలం పసలపూడి గ్రామంలో గొడిచర్ల మునసబు మొగళ్ళపు నరసయ్య, సీతమ్మ దంపతులకు జన్మించారు. ధనిక కుటుంబంలో జన్మించిన వీరన్న కమ్యూనిస్టు సిద్ధాంతాలకు ఆకర్షితులై యుక్త వయస్సు లోనే కమ్యూనిస్టు పార్టీ నాయకుడిగా పసలపూడి గ్రామంలో పనిచేశారు. 1940 సంవత్సరంలో మొక్క తోటల వ్యవసాయం పై మక్కువ తో జంగారెడ్డిగూడెం గ్రామానికి వచ్చి వ్యవసాయ భూములు కొని మామిడి తోటలు ,బత్తాయి తోటలు, వంటి వ్యవసాయం ప్రారంభించారు. అప్పటి కమ్యూనిస్టు నాయకులు కీర్తిశేషులు సంకు అప్పారావు (ఎమ్మెల్సీ) , కీర్తిశేషులు వంకా సత్యనారాయణ (ఎమ్మెల్యే), వీరమాచినేని విమలాదేవి (ఎంపీ) కీర్తిశేషులు చిట్టూరి సుబ్బారావు (ఎంపి), డివివిఎస్ వర్మ , స్థానిక నాయకులు చెరుకూరి కోటేశ్వరరావు, ఎస్ జి షరీఫ్. లతో ఎంతో అనుబంధం కలిగి ఉండే వారు. ఒకవైపు వ్యవసాయం, మరోవైపు కమ్యూనిస్టు పార్టీలో చురుకైన పాత్ర పోషిస్తున్న వీరన్నకు 1955 సంవత్సరంలో ఆయన భార్య అనారోగ్యంతో పరమపదిం చారు. అప్పటికి వీరన్నకు ఏడు సంవత్సరములు, ఐదు సంవత్సరాలు వయస్సుగల ఇద్దరు కుమారులు ఉన్నారు. వైద్య సౌకర్యాలు అందుబాటులో లేకపోవడం వల్లనే తన భార్య మరణించిందని భావించిన వీరన్న , ఇటువంటి బాధ జంగారెడ్డిగూడెం గ్రామంలో మరెవ్వరికి రాకూడదని భావించి , తన తండ్రి మొగళ్ళపు నరసయ్య పేరుతో ప్రభుత్వ ఆస్పత్రి నిర్మాణానికి 5 ఎకరాలు ప్రభుత్వానికి దానం ఇచ్చారు. సుమారు నాలుగు ఎకరాలు 56 సెంట్లు భూమిని నిరు పేద ప్రజలకు ఒక్కొక్కరికి ఐదు సెంట్లు దాన పట్టాలుగా పంపిణీ చేశారు. జంగారెడ్డిగూడెం లో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి అశ్వరావుపేట రోడ్ లో రెండు ఎకరాల స్థలాన్ని విద్యుత్ శాఖకు ఉచితంగా ఇచ్చారు. ఆయన ఎంతోమందికి ఆర్థిక సహాయం చేసేవారు. నిస్వార్ధంగా భారత కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి జంగారెడ్డిగూడెం ప్రాంతంలో విశేష కృషి చేసిన మొగళ్ళపు వీరన్న 1989 సంవత్సరం నవంబర్ 10 న పరమపదించారు. ఆయన మృతి చెంది నేటికి 35 సంవత్సరాలు గడిచినప్పటికి చిరస్మరణీయులు.

సచివాలయ సిబ్బంది ఇంటింటి సర్వే

విశాలాంధ్ర-టి నరసాపురం: సచివాలయ సిబ్బందితో ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నట్లు మండల అభివృద్ధి అధికారి ఎస్ వెంకటేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని 15 గ్రామ పంచాయతీల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఇంటింటి సర్వే నిర్వహించి 21వేల గృహాలను జియోటాగ్ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మండలంలోని బ్యాంకు ఖాతాదారులు తమ బ్యాంకు ఖాతాలు నిలిచి పోయిన, ఆధార్ లింకు చేయించని 5,800 వేల మంది వెంటనే ఆయా బ్యాంకులను సంప్రదించాలి అన్నారు. పాఠశాల రికార్డుల్లో విద్యార్థుల పేర్లు, పుట్టిన తేదీలు తప్పులు ఉన్నట్లయితే సరిచేయించుకోవాలని, అందుకోసం విద్యార్థులు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులను సంప్రదించాలని ఆయన తెలిపారు.

బెల్టు షాపు నిర్వహిస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర - పెనుమంట్ర: పెనుగొండ మండలం సిద్ధాంతం గ్రామంలో బెల్టు షాపు నిర్వహిస్తున్న గుండబత్తుల వెంకటేశ్వరరావును అరెస్టు చేసి అతని వద్ద నుంచి 11 మద్యం బాటిళ్ళను స్వాధీనం చేసుకున్నామని తణుకు ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎస్. మణికంఠ రెడ్డి తెలిపారు. కొత్త మద్యం పాలసీ ప్రారంభమైనప్పటి

నుంచి ఇప్పటివరకు మొత్తం తొమ్మిది బెల్ట్ షాపు నిర్వాహకులపై కేసులు నమోదు చేసి వారి వద్ద నుంచి 150 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఎస్సై ఆర్. మధు, బి. లక్ష్మి, సిబ్బంది ఈ దాడుల్లో పాల్గొన్నారు.

ఉచిత న్యాయ సహాయం పొందండి

విశాలాంధ్ర -భీమవరం: అర్హులైన ప్రతీ ఒక్కరూ ఉచిత న్యాయ సహాయాన్ని పొందవచ్చని బార్ అసోసియేషన్ అధ్యక్షులు యేలేటి న్యూటన్ అన్నారు. శనివారం జాతీయ న్యాయ సేవా దినోత్సవం సందర్భంగా భీమవరం మండలం యనమదుర్రులోని డ్వాక్రా భవనంలో

న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయ సేవాధికార చట్టం ద్వారా మహిళలు, పిల్లలు, షెడ్యూల్ కులాలు, తెగలకు చెందినవారు, మానసిక వికలాంగులు, ప్రకృతి వైపరీత్య బాధితులు, పారిశ్రామిక కార్మికులు, సంవత్సర ఆదాయం మూడు లక్షల లోపు ఉన్నవారందరూ ఉచిత న్యాయ సహాయానికి అర్హులన్నారు. డిసెంబర్ 14న జరగబోయే జాతీయ లోక్ అదాలత్‌లో కక్షిదారులు కేసులను రాజీ చేసుకోవచ్చని ఆయన సూచించారు. కార్యక్రమంలో న్యాయవాదులు పి.అంబేద్కర్, ఎన్. సుధీర్, బి.సురేష్ కుమార్, ఎం.బి.భవాని, కె.జ్యోతి, డి.రవికిరణ్, ఎపిఎం వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

చోరీ సొత్తు స్వాధీనం

విశాలాంధ్ర-భీమడోలు: భీమడోలు జంక్షన్ వద్ద ఇటీవల జరిగిన చోరీ ఘటనలో నిందితుల నుంచి రికవరీ చేసిన చోరీసొత్తును కోర్టు ఆదేశాల మేరకు భీమడోలు పోలీసులు శనివారం సర్కిల్ కార్యాలయంలో రూ. 2. 80లక్షలను బాధితులకు అందజేసారు. ద్వారకా

తిరుమల మండలం గుణ్ణంపల్లి గ్రామానికి చెందిన చిరువ్యాపారి తుమ్మలపల్లి మహేశ్వరరావు సెప్టెంబర్ 18వ తేదీన భీమడోలు జంక్షన్ స్టేట్ బ్యాంక్ లో రూ. 3లక్షలను వ్యాపార లావాదేవీలు నిమిత్తం విత్ డ్రా చేసి ఒక బ్యాగ్ లో భద్రపరిచి ద్విచక్ర వాహనానికి తగిలించుకుని బైక్ స్టార్ట్ చేసే సమయంలో డబ్బులు దొంగిలించబడ్డాయని గ్రహించి భీమడోలు సిఐ విల్సన్,ఎస్ఐ సుధాకర్ లకు ఫిర్యాదు చెయ్యగా స్పందించిన పోలీసులు జిల్లా ఎస్పీ కే ప్రతాప్ శివ కిషోర్ పర్యవేక్షణలో సెప్టెంబర్ నెల 23వ తేదీ నాలుగు రోజుల్లో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి రూ. 2. 80లక్షలు రికవరీ చేసారు. ఆ సొమ్మును శనివారం కోర్టు ఆదేశాల మేరకు భీమడోలు సర్కిల్ కార్యాలయంలో సిఐ విల్సన్,ఎస్ఐ సుధాకర్, సిబ్బంది బాధితులకు అందించగా వారు సంతోషం వ్యక్తం చేసారు.

రేపు భవన నిర్మాణ కార్మిక సంఘం ధర్నా విజయవంతం చేయండి

విశాలాంధ్ర-తణుకు: భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై 11న కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నా లో జిల్లాలోని భవన నిర్మాణ కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని పశ్చిమగోదావరి జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం (ఏఐటియుసి అనుబంధం) పిలుపు నిచ్చింది. శనివారం స్థానిక తణుకు భవన నిర్మాణ కార్మిక సంఘం భవనంలో పశ్చిమగోదావరి జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు బొల్లాడ నాగరాజు అధ్యక్షత వహించారు. బొల్లాడ నాగరాజు, కార్యదర్శి పోలిరాతి ఆదినారాయణ మాట్లాడుతూ భవన నిర్మాణరంగ కార్మికుల సమస్యలపై ప్రభుత్వం పరిష్కారం చూపాలని, భవన నిర్మాణ కార్మికుల బిల్డింగ్ అండ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డును పునరుద్ధరించాలని కోరారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఐదు నెలలు కావస్తున్నదని, భవనిర్మాణ కార్మికులకు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరారు.. ఈ సమావేశంలో జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ మైలవరం శ్రీరాం బాబు ఏడిద గోపాలకృష్ణ జిల్లా కార్యవర్గ సభ్యులు కోడే సాయి బాలాజీ ,రాసాబత్తుల అనుకుమార్ ,వెన్న భత్తుల నాగేశ్వరరావు తణుకు భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు కొక్కిరమెట్టి సత్తిబాబు ,గోపాలకృష్ణ ,వేల్పూరు యూనియన్ అధ్యక్షులు బండారు కోట నాగేశ్వరరావు ,రేలంగి యూనియన్ అధ్యక్షులు బళ్ళా శ్రీనివాసు ,తణుకు ఎలక్ట్రికల్ యూనియన్ బళ్ళ నాని,తణుకు కార్పెంటర్ సంఘం అధ్యక్షులు శేషగిరి,తణుకు పెయింటర్ సంఘ అధ్యక్షులు బాబు రాజేంద్రప్రసాద్,తణుకు ఐరన్ సంఘం అధ్యక్షులు బాబూరావు,టైల్స్ యూనియన్ శివ , బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నూజివీడులో మాలల ఆత్మగౌరవ సభ

విశాలాంధ్ర- నూజివీడు : ఈనెల 24వ తేదీ సాయంత్రం నూజివీడులో మాలల ఆత్మగౌరవసభను ఏర్పాటు చేసినట్లు మాల యోధుల సంక్షేమ సంఘం నాయకులు కృష్ణా జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గుడిమల్ల కృష్ణంరాజు, నత్త నాగేశ్వరరావు, పిళ్ళా చరణ్ తెలిపారు. శనివారం నూజివీడు స్త్రీ శక్తి భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మాలలను ఐక్యం చేసి వారి ఆత్మగౌరవం కాపాడడం కోసం నూజివీడు నియోజకవర్గం మాల యోధుల సంక్షేమ సంఘం ఏర్పాటు చేసినట్టు తెలిపారు. నూజివీడు పట్టణంలో ఈనెల 24న ఏర్పాటు చేస్తున్న ఆత్మగౌరవ సభకు అంబేద్కర్ మునిమనవడు రాజరత్న అంబేద్కర్ ముఖ్య అతిథిగా రానున్నారని ఆయనతోపాటు రాష్ట్రస్థాయిలో పేరుగాంచిన పలువురు అంబేద్కరిస్టులు, మాలల అభివృద్ధి కోసం శ్రమిస్తున్న నేతలు హాజరుకానున్నారని వారు పేర్కొన్నారు.

ఏపీఎస్ఆర్టీసీ రీజనల్ బోర్డు చైర్మన్‌గా అప్పల నాయుడు నియామకం

విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు : కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి 3 పార్టీల్లో కష్టపడిన సామాన్యుకు ప్రాధాన్య తను ఇస్తున్నా రని రెడ్డి అప్పలనాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు కూటమి ప్రభుత్వం నామినేట్ పదవుల్లో తనకు విజయవాడ జోన్ ఏపీఎస్ఆర్టీసీ రీజనల్ బోర్డ్ చైర్మన్ గా ప్రకటించడం సంతోషంగా ఉందన్నారు. ఇందులో భాగంగా రెడ్డి అప్పల నాయుడుని పలువురు జన సైనికులు, వీర మహిళలు, కూటమి పార్టీల నాయకులు స్థానిక చెంచుల కాలనీలోని ఆయన నివాసంలో కలిసి అభినందనలు తెలియజేశారు. తనపై నమ్మకంతో ఈ పదవిని ఇచ్చిన పవన్ కళ్యాణ్, నాదెండ్ల మనోహర్, జిల్లా అధ్యక్షులు కొటికలపూడి గోవిందరావు, నాయకులు కరాటం రాంబాబుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.

ఘనంగా సత్యనారాయణరెడ్డి వర్ధంతి

విశాలాంధ్ర - కామవరపుకోట: చింతలపూడి సీపీఐ ఉద్యమ దారుడు,రైతు బాంధవుడు కారుమూడి సత్యనారాయణ రెడ్డి వర్ధంతి శనివారం కామవరపుకోటలో మండల సీపీఐ ఆధ్వర్యంలో, భూ పోరాట సమితి యోధుడు శెట్టి బాలాజీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి టీవీఎస్ రాజు మాట్లాడుతూ రైతుల హక్కుల కోసం, రైతులు పండించిన పంటల గిట్టుబాటు ధరల కోసం, రైతులకు అవసరమైన వ్యవసాయ పనిముట్లు విత్తనాలు, పురుగుమందులు తదితర రైతులకు అవసరమైన వాటిని చౌక ధరలు ఇవ్వాలని, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని రైతులందరికీ ఉచిత విద్యుత్ అందించాలని పోరాటం చేస్తూ పోరుబాటలోనే ప్రాణాలర్పించిన సిపిఐ చింతలపూడి తాలూకా ఉద్యమ నిర్మాత రైతు బాంధవుడు కారుమూడి సత్యనారాయణ రెడ్డి అన్నారు. ఆయన ఉద్యమ బాటలోనే జీవితాంతం కొనసాగు తామని సిపిఐ కామవరపుకోట మండల కార్యదర్శి టీవీఎస్ రాజు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు జీ సత్యనారాయణ, టి. రాములమ్మ, చలమాల శ్రీనివాసరావు, మీనుగుల దుర్గారావు, ఏఐటీయూసీ నాయకులు కూతాడ వెంకటేశ్వరరావు, బాలిన రమణారావు, నల్లమోతుల అప్పన్న, బి వి రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంలో పోలీసుల హవా

చెరువులో చేపలు పట్టుకుపోతున్నారని ఫిర్యాదు చేసినా పట్టించుకోని పోలీసులు

విశాలాంధ్ర - కైకలూరు : కైకలూరులో 100 ఎకరాలకు సంబంధించి గత కొంత కాలంగా వివాదం నడుస్తోంది. నలుగురు రైతులు, పార్టీ కండువాలతో కొందరు 100 ఎకరాల చెరువు పై అల్లరి చేసి చెరువులోని చేపలను మూడు రోజులపాటు ఇష్టంవచ్చి నట్లుగా పట్టుకెళ్లినా పోలీసులకు ఫోన్ చేస్తే కనీసం ఫోన్లు తియ్యలేదని మాజీ ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు అన్నారు. 100 ఎకరాల్లో నలుగురు రైతులు పార్టీ కండవాలతో చెరువుగట్టు పై చేసిన అల్లర్లు పై సీతారామ ఫంక్షన్ హాలులో కమిటీ సభ్యులు మరియు 100 ఎకరాలకు సంబంధించిన రైతులు నియోజకవర్గంలోని రైతులు మాజీ శాసనసభ్యులు దూలం నాగేశ్వరరావు సమక్షంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు మాట్లా డుతూ కమిటీ సభ్యుల సమక్షంలో లీజుకు కొన్న సందర్భంలోని అంశాలను రైతుల నుండి కమిటీ సభ్యులకు వివరించారు. 100 ఎకరాలను ఏ పరిస్థితుల్లో దూలం వినయ్, దూలం శ్యామ్ తీసుకున్న అంశాలు రైతుల నుండి కమిటీ సభ్యులకు తెలిపారు. పోలీసులు ఇలాంటి దుర్మార్గపు పనులను ప్రోత్సహించకూడదని రైతులు అభిప్రాయం తెలియజేసారు.

వైసీపీపై కక్షసాధింపు చర్యలు మానుకోవాలి

ఏఎస్పీకి వినతి

విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు : రాష్ట్రంలో వైయస్సార్ పార్టీ నేతలు, కార్యకర్తలపై కక్షసాధింపు చర్యలు మానుకోవాలని ఏలూరు జిల్లా అధ్యక్షుడు దూలం నాగేశ్వరరావు విమర్శించారు. వైసీపీ నేతలను లక్ష్యంగా చేసుకొని పోలీసులు అక్రమ కేసులు బనాయించడం దారుణం అన్నారు. శనివారం ఏలూరులోని జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏఎస్పి నక్కా సూర్యచంద్రరావుకు ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏలూరు నియోజకవర్గ అధ్యక్షులు మామిళ్లపల్లి జయప్రకాష్, నూజివీడు నియోజకవర్గం అధ్యక్షుడు మేకపాటి ప్రతాప్ అప్పారావు, చింతలపూడి నియోజకవర్గ అధ్యక్షుడు కంభం విజయరాజుతో కలిసి దూలం నాగేశ్వరరావు విలేకరులతో మాట్లాడారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో సోషల్ మీడియాలో టీడీపీపై పెట్టిన పోస్టులను కావాలనే దురుద్దేశంతో ప్రస్తుతం వైసీపీ నేతలు, కార్యకర్తలపై ఉద్దేశ పూర్వకంగా కేసులు బనాయించడం సరికాదన్నారు. ఈ విధంగా చూస్తే గతంలో అప్పటి ప్రతిపక్షంగా ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం సైతం అనేక ట్రోలింగ్ లను వైసిపిపై సోషల్ మీడియాలో ప్రచారం చేసిందని గుర్తు చేశారు. ప్రస్తుతం అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం నేటికీ కూడా వైసీపీపై సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నప్పటికీ పోలీస్ శాఖ చర్యలు తీసుకోకపోవడం లేదని చెప్పారు. పోలీసులు ఏకపక్ష ధోరణి అవలంబిస్తున్నారనడానికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలే నిదర్శనమని చింతలపూడి కన్వీనర్ విజయరాజు విమర్శించారు. ఇప్పటికైనా వైసీపీ పై కక్ష సాధింపు ధోరణి మానుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు మున్నుల జాన్ గురునాథ్, కిలాడి దుర్గారావు, తంబి, తదితరులు పాల్గొన్నారు.

14 నుంచి జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర -భీమవరం: ఈనెల 14 నుంచి 20వ తేదీ వరకు భీమవరం పట్టణంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను చదువరుల సంఘం, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని సంఘం అధ్యక్షులు అరసవల్లి సుబ్రమణ్యం, గౌరవాధ్యక్షులు కంతేటి వెంకటరాజు, కన్వీనర్ చెరుకువాడ రంగసాయి తెలిపారు. ఛాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో శనివారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. జాతి కులమత రాజకీయ రహితంగా అన్ని వర్గాల వారిని కలుపుకుని ఈ వారోత్సవాలను నిర్వహిస్తున్నామని, అందరూ జయప్రదం చేయాలని కోరారు. ఈనెల 14 నుంచి 20వ తేదీ వరకు పట్టణంలోని గ్రంథాలయంలో ఈ వారోత్సవాలను నిర్వహిస్తున్నామని, 14న డిఎన్నార్ కళాశాలలో ప్రారంభిస్తామని, శ్రీఆదిత్య, కేజీఆర్ఎల్, ఎస్ఆర్ కేఆర్ కళాశాల, ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థులకు గ్రంథాలయాల పట్ల అవగాహన వివిధ పోటీలు, అవగాహన ర్యాలీలు నిర్వహిస్తామని అన్నారు. కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ సభ్యులు కలిగొట్ల గోపాలశర్మ, దాయన చంద్రజీ, అల్లు రామకృష్ణ, అల్లు శ్రీనివాస్, కొండ్రు శ్రీనివాస్, పద్మ, పరిమి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎంఏ షరీఫ్, కొత్తపల్లి సుబ్బారాయుడులకు సముచిత స్థానం

విశాలాంధ్ర-నరసాపురం: అడ్వైజర్ గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ మైనార్టీ అఫైర్స్ మాజీ శాసన మండలి చైర్మన్ ఎంఏ షరీఫ్ కు క్యాబినెట్ ర్యాంక్, సీనియర్ జనసేన నాయకులు కొత్తపల్లి సుబ్బారాయుడు కు ఏపీ స్టేట్ కాపు వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించడం అభినందనీయమని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి పొత్తూరి రామరాజు, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జక్కం శ్రీమన్నారాయణ తమ హర్షాన్ని వ్యక్తం చేశారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎం ఏ షరీఫ్ శాసనమండలి చైర్మన్ గా వ్యవహరించినప్పుడు అనేక ప్రలోభాలు పెట్టినా , భయపెట్టినా అమరావతికి మద్దతు ఇస్తూ తీర్మానం చేయడం వల్ల రాష్ట్ర రాజధాని అమరావతి ఏర్పాటు సులభ మార్గమైందని అన్నారు. నీతికి నిజాయితీకి నిలువుటద్దం అయిన షరీఫ్ కు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు క్యాబినెట్ ర్యాంక్ హోదా కల్పించడం అభినందనీయమని అన్నారు. కూటమి ప్రభుత్వ గెలుపులో ప్రధాన పాత్ర పోషించిన కొత్తపల్లి సుబ్బారాయుడు ను గుర్తించి కాపు కార్పొరేషన్ చైర్మన్ గా నియమించడం ముఖ్యమంత్రి చూపిన చొరవ, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో పట్టణ టీడీపీ కార్యదర్శి కోళ్ల పెద్దిరాజు మండల టీడీపీ అధ్యక్షుడు గుబ్బల నాగరాజు టీడీపీ నాయకులు అధికారి అంత రామారావు, వాతాడి ఉమా సంకు భాస్కర్ నాయుడు, పెండ్ర శ్రీనివాస్ జక్కం కాశి, సాకేటి రామారావు దొల్ల రత్నరాజు తదితరులు పాల్గొని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

తాటాకిల్లు అగ్నికి ఆహుతి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : తాటాకు ఇల్లు అగ్నికి ఆహుతైన సంఘటన మండలంలో వంక బొత్తప్ప గూడెం గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన వంక సత్యనారాయణ తండ్రి సింగన్నకు చెందిన తాటాకు ఇల్లు అగ్నికి ఆహుతి అయ్యిందని అన్నారు. తాటాకిల్లు మంటలు చెలరేగడంతో ఇంటిలో ఉన్న పిల్లలు కేకలు వేసుకుంటూ బయటకు వచ్చారని, సత్యనారాయణ తన భార్య వ్యవసాయ పనులకు వెళ్లిన సమయంలో ప్రమాదవశత్తు తాటాకు ఇల్లు, ఇంటిలో ఉన్న గృహోపకరణాలు పూర్తిగా కాలిపోయాయన్నారు. జంగారెడ్డిగూడెం అగ్నిమాపక కేంద్రం అధికారులకు గ్రామస్తులు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకుని, మంటలను అదుపు చేశారు.

ఉద్యోగంలో సేవలు చిరస్థాయిగా నిలుస్తాయి

విశాలాంధ్ర - దేవరపల్లి : ఏ ప్రభుత్వ ఉద్యోగికైనా పదవీ విరమణ తప్పదని ఉద్యోగం లో చేసిన సేవలు చిరస్థాయిగా నిలుస్తాయని దేవరపల్లి ఎంపీపీ కేవీకే దుర్గారావు అన్నారు దేవం పల్లి కరుటూరిఫంక్షన్ హాల్లో శనివారం దేవరపల్లి ఆర్ఐగా పనిచేసిన డి వెంకటేశ్వరరావు పదవీ విరమణ సన్మాన సత్కార సభ జరిగింది తాసిల్దార్ కే రాజ్యలక్ష్మి మాట్లాడుతూ ఏ ప్రభుత్వ ఉద్యోగికైనా ఉద్యోగ బాధ్యతలు చేపట్టి నాడే పదవి విరమణ తేదీ ఉంటుందని అన్నారు. రెవెన్యూ ఇన్స్పెక్టర్గా బాధ్యతలు సక్రంగా నిర్వహించారని ఆమె అన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాస్ రెవెన్యూ అధికారులు, సిబ్బంది పలువురు ప్రజాప్రతిని ధులు ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు

గ్రాడ్యుయేట్ ఓటుకు 2752 మంది దరఖాస్తు

విశాలాంధ్ర - అనపర్తి : ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు పురస్కరించుకుని మండ లంలో 2752 మంది పట్టభద్రులు ఓటు నమో దుకు దరఖాస్తు చేసుకున్నారని తాహసీల్దార్ అనిల్ కుమార్ తెలిపారు. ఆన్లైన్ ద్వారా 1406, ఆఫ్లైన్ ద్వారా1346 వెరసి 2752 మంది పట్టభద్రులు ఓటు నమోదుకు దరఖాస్తు చేసుకున్నారని తాహసీల్దార్ తెలిపారు.

ఎమ్మెల్యే దంపతులతో స్వామికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - బిక్కవోలు : కార్తీక మాసం సందర్భంగా బిక్కవోలు మండలం బలభద్ర పురం శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆల యంలో స్వామివారిని ఎమ్మెల్యే నల్లమిల్లి రామ కృష్ణారెడ్డి మహాలక్ష్మి దంపతులు దర్శించుకు న్నారు.అనంతరం వేపచెట్టు, రావిచెట్టు వద్ద స్వామి వారికి ఎమ్మెల్యే దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

బారులు తీరిన లారీలు

ఇసుక అందక ఇక్కట్లు....

ల మండలంలోవని తీపర్రు ఇసుక ర్యాంపు వద్ద శనివారం విని యోగదారులు లారీలతో బారులు తీరారు. ఉదయం నుండి పడిగా పులు కాస్తున్నా ఇసుక అందక చాలా ఇబ్బందులు పడాల్సి వస్తుందని విని యోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇసుక నిల్వ లేకపోవడం వలన ఎప్పటికప్పుడు వెళ్లిపోవడం వలన ఈ ఇబ్బంది తలెత్తిందని అలువురు అంటున్నారు.అధికారులు ఇబ్బంది లేకుండా వినియోగదారులకు ఇసుక అందే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

పలువురికి ఎమ్మెల్యే పరామర్శ

విశాలాంధ్ర - రంగంపేట : ప్రమాదవశాత్తు గాయపడ్డ నియోజక వర్గ టీడీపీ మహిళా కమిటీ సభ్యు రాలు ధర్మశుల లక్ష్మిని ఎమ్మెల్యే నల్ల మిల్లి రామకృష్ణారెడ్డి పరామర్శిం చారు. శనివారం ఇటీవల మృతి చెందిన టిడిపి మండల ఎస్సీ సెల్ సభ్యులు మోరంపూడి దుర్గారావు (అనపర్తి), టిడిపి నేత నల్లమిల్లి దుర్గారెడ్డి (కొంకు దురు) కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పరామర్శిం చారు. ఆయన వెంట మామిడిశెట్టి శ్రీను, షేక్ దరియా ఉన్నారు.

అగ్నికి ఆహుతైన గేదెలపాక

విశాలాంధ్ర - కడియం : కడియం మండలం, దుళ్ల గ్రామం, ఎస్సీ కాలనీలో గుం టూరు వీర వెంకటరమణకు చెందిన గేదెల పాకకు నిప్పు అంటుకుని అగ్నికి ఆహుతైంది. మండపేట ఫైర్స్టేషన్కు సమాచారం అందిం చిన వెంటనే హుటా హుటిన ఫైర్ ఇంజన్ మంటలను అదుపు చేసింది. ఎస్ఎఫ్ఓ హను మంతరావు మాట్లాడుతూ ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు కాల్చిన దీపావళి టపాసులు పాకపై పడి అగ్నికి ఆహుతి అయిందని, స్థానికులు చెప్పిన విషయాల ద్వారా రిపోర్ట్ నమోదు చేశారు. ఎల్ ఎఫ్ వెంకటరావు, పిఒపి జిజెఎం రాజు, ఎఫ్ఎం సిహెచ్ కిరణ్ బాబు తదితరులు ఉన్నారు.

కస్తూర్బా ఆశ్రమానికి పూర్వ వైభవం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - సీతానగరం : స్వతంత్ర సమరయోధుల కానుకగా కస్తూర్బా గాంధీ ఆశ్రమం అని రాబోయే రోజుల్లో ఈ ఆశ్రమాన్ని పూర్వ వైభవం తెచ్చే విధంగా చర్యలు చేపడతామని రాజా నగరం నియోజకవర్గ ఎమ్మెల్యే బత్తుల బలరామ కృష్ణ అన్నారు. మండలంలో సీతా నగరం గ్రామంలోని కస్తూర్బా గాంధీ ఆశ్రమం 100 సవంత్స రాల పండుగ ఘనంగా నిర్వహించారు. దీనిలో జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన బత్తుల బల రామకృష్ణ , అవనిగడ్డ శాసనసభ్యులు మం డలి బుద్ధప్రసాద్. అనంతరం శతవార్షికో త్సవ స్తూప ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల మాట్లా డుతూ 1924 లో బ్రిటిష్ పాలకులకు వ్యతి రేకం గా స్వతంత్ర సమరయో ధులు శిక్షణ తరగ తులు ఇవ్వటానికి డాక్టర్ బ్రహ్మ జోషుల సుబ్రహ్మ ణ్యం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గౌతమి సత్యాగ్ర హ ఆశ్రమానికి 1929, 1933లో రెండుసార్లు మహా త్మా గాంధీ కస్తూరి బాయ్ కలిసి ఆశ్రమానికి విచ్చేసి బస చేయడంతో ఈ ఆశ్రమానికి కస్తూరి గాంధీ ఆశ్రమంగా పేరు మార్చారు. అంతటి చరిత్ర గల ఈ గౌతమీ సత్యాగ్ర హ ఆశ్రమం శత వార్షి కోత్సవ పాల్గొనడం అదృష్టం అని అన్నారు. బుద్ధప్రసాద్ మాట్లాడుతూ ఆనాటి స్వతంత్ర సమ యోధులకు త్యాగ ఫలితమే ఈనాటి స్వతంత్రం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహ కురాలు సుశీల, జనసేన, టీడీపీ, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రుడా చైర్మన్ బొడ్డుకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు

విశాలాంధ్ర - అనపర్తి : రాజమహేంద్రవరం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (రుడా) చైర్మన్గా బొడ్డు వెంకటరమణ చౌదరి నియమితులు కావడం పట్ల ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా శనివారం రుడా చైర్మన్గా నియమితు లైన బొడ్డు వెంకటరమణ చౌదరికి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఫోన్లో శుభా కాంక్షలు తెలిపారు.

కొవ్వూరులో జాతీయ న్యాయ సేవా దినోత్సవం

విశాలాంధ్ర - కొవ్వూరు : ప్రతి మనిషి జీవితం చట్టంతో ముడిపడి ఉందని చట్టంపై అవగాహన కల్పించు కోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని 9వ అదనపు జిల్లా జడ్జి జి వి ఎల్ సర స్వతి తెలిపారు. జాతీయ న్యాయ సేవా దినోత్సవం సందర్భంగా శనివారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం లో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా హాజరైన తొమ్మిదో అదనపు సీనియర్ సివిల్ జడ్జ్ జీవీఎల్ సరస్వతి మాట్లాడుతూ ప్రజల జీవన మనుగడకు చట్టాల రూపకల్పన చేశారని లీగల్ సెల్ సర్వీస్ అథారిటీ ద్వారా ప్రతి వ్యక్తికి న్యాయ సహాయం చేయడం జరుగుతుం దన్నారు. ఎస్సీ,ఎస్టీ, వారు లీగల్ సెల్ సర్వీస్ అథారిటీ ద్వారా న్యాయ సేవలను పొందవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమం లో బార్ అసోసియేషన్ అధ్యక్షులు యాగంటి చలపతిరావు, అడ్వకేట్స్ పివిపి లక్ష్మి, ఎన్ క్రాంతిధర్, ఏ ఎస్ ఐ శ్రీనివాస్, కోర్టు కానిస్టేబుల్ వి.హారి మెప్మా సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు

నాణేలతో ఎమ్మెల్యే నల్లమిల్లికి తులాభారం

విశాలాంధ్ర - బిక్కవోలు : బలభద్రపురం శ్రీ దేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డికి నాణెంలతో తులా భారం నిర్వహిం చారు. శనివారం టిడిపి నేత చప్పా శ్రీను కుమారుడు అరుణ్ ఎమ్మెల్యేగా నల్లమిల్లి రామకృష్ణారెడ్డి విజయం సాధిస్తే నాణెలతో ఇస్తామని మొక్కుకున్న మొక్కుబడి ఎమ్మెల్యే చెల్లించారు.

ట్రాక్టర్ బోల్తా : వ్యక్తి మృతి

విశాలాంధ్ర - కడియం : మొక్కల లోడుతో వెళుతున్న ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడడంతో ఒకవ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. కడియం సీఐ వెంకటేశ్వరావు తెలిపిన వివరాల ప్రకారం కడియం మండలం, కడియపులంక గ్రామంలో గల గోదావరి గట్టు, బూరుగు పుంత వద్ద శుక్ర వారం మధ్యాహ్నం సుమారు 3:30 గంటల సమయంలో మొక్కల లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడటంతో డ్రైవర్ ట్రాక్టర్ క్రింద ఇరుక్కుని అక్కడికక్కడ మృతి చెందినట్లు ఆయన తెలియ జేశారు. ద్వారంపూడి విష్ణు ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం చనిపోయిన వ్యక్తి తన బావమరిది నాగారపు వీర రామకృష్ణ అని, రాజనగరం మండలం తోకాడ గ్రామంలో నివాసం ఉంటున్నాడని, మొక్కల లోడుతో వెళుతూ అదుపుతప్పి ట్రాక్టర్ బోల్తా పడి చనిపోయినట్లు కడియం పోలీస్స్టేషన్లో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. కేసును ఎస్ఐ ధనలక్ష్మి ప్రసన్న దర్యాప్తు చేస్తున్నా రన్నారు.

శెట్టిబలిజ సంఘం అభివృద్ధికి దోహదం

- కూడిపూడికి శెట్టిబలిజ కార్పొరేషన్ ఏపీ చైర్మన్ పదవి హర్షణీయం
- బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మల్లిఖార్జున స్వామి

విశాలాంధ్ర - రాజానగరం : కూడిపూడి సత్తిబాబుకు ఎన్డీఏ కూట మి కట్ట బెట్టిన పదవితో గౌడ, శెట్టి బలిజ సంఘం అభి వృద్ధికి దోహద పడుతుందని బీసీ సంక్షేమ సంఘం తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు వంక మల్లిఖార్జున స్వామి హర్షం వ్యక్తం చేశారు. మండలంలోని దివా న్ చెరువు గ్రామానికి చెందిన వంక మల్లిఖార్జున స్వామి విశాలాంధ్రతో శని వారం చరవాణిలో మాట్లాడుతూ ఏపీ శెట్టిబలిజ వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్గా కూడిపూడి సత్తిబాబును నియమిం చడం అభినందనీయ మన్నారు. సత్తిబాబు నియామకం తమ ప్రాంత బీసీ సం క్షేమ అభివృద్దికి ఎంతో ఉపయోగపడుతుందని ధీమా వ్యక్తంచేశారు. నూతనం గా నియమ కమైన కుడిపూడి సత్తిబాబుకి శుభాకం క్షలు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రా ఎన్డీఏ కూటమి ప్రభు త్వం విడుదల చేసిన ద్వితీయ జాబితాలో 59 నామినే టెడ్ పోస్టుల్లో కీలక పదవిని కట్టబెటినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు , డిప్యూటీ సిఎంపవన్కు, మంత్రి నారా లోకేష్లకు ధన్యవాదాలు తెలిపారు.

జాతీయ న్యాయసేవాధికారి సంస్థ సేవలపై అవగాహన

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం రూరల్ : భారతదేశంలో ప్రతి ఒక్కరికీ న్యాయ సేవ లపై అవగాహన పెంచేందుకు జాతీయ న్యాయ సేవా దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం నవంబర్ 9న జరుపుకొంటున్నట్టు జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి కె. ప్రసాద్ బాబు పేర్కొన్నారు. జాతీయ న్యాయ సేవాధికార దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. ప్రకాష్ బాబు నేతృత్వంలో శనివారం రాజమహేంద్రవరం రూరల్ మండలం పిడుంగొయ్యి జిఎస్కే న్యాయ కళాశాల ఆడి టోరియంలో నిర్వహించిన జాతీయ న్యాయ సేవాధికార దినోత్సవంపై న్యాయ కళా శాల విద్యార్థులతో అవగాహన సదస్సు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లీగ ల్ సర్వీసెస్ అథారిటీస్ యాక్ట్లోని వివిధ సెక్షన్ల గురించి ప్రజలకు అవగాహన కల్పించ దంతో పాటు చట్టం ఆమోదించిన రోజును గుర్తుం చుకో వడం కోసం ఈ దినోత్సవాన్ని జరుపుకోవా ల్సిన అవసరం ఉందన్నారు. భారతదేశంలో న్యాయ సహాయ కార్యక్రమాలకు చట్టబద్ధమైన పునాది అవ సరమని 1987లో లీగల్ సర్వీసెస్ అథారిటీస్ చట్టం ఆమోదించారన్నారు. దేశంలోని తక్కువ-ఆదాయ జనాభాలోని సభ్యులకు అర్హత కలిగిన ఉచిత న్యాయ సహాయం అందించడానికి చట్టం సహాయం చేస్తుందన్నారు. చట్టపరమైన యంత్రాం గాన్ని సమర్థవంతంగా నిర్వహించడం, ప్రమేయం ఉన్న అన్ని పక్షాలకు సమాన న్యాయాన్ని అందిం చడం ప్రధాన ఉద్దేశం అని పేర్కొన్నారు. సమాజం లో వచ్చిన ప్రతి మార్పును మనం స్వీకరించాలని డి ఎల్ ఎస్ ఏ కార్యదర్శి ప్రకాష్ బాబు న్యాయ విద్యా ర్థులకు సూచించారు. న్యాయ విద్యార్థులు వారు నిర్దేశించుకున్న లక్ష్యసాధనలో సమాజంలోని పేదవారికి న్యాయాన్ని అందించే దిశగా కనీసం 10 సంవత్సరాలు న్యాయ సేవలు అందించినప్పుడే లక్ష్యాన్ని చేరుకోగలమన్నారు. ఈ అవగాహన సదస్సులో న్యాయ కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాప కులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆదిత్య ప్రొఫెసర్ వినాయక్‌కు డాక్టరేట్

విశాలాంధ్ర - గండేపల్లి : ఆదిత్య యూనివర్సిటీ అగ్రికల్చరల్ ఇంజనీ రింగ్ విభాగ అసిస్టెంట్ ప్రొఫెసర్ మూడే వినాయక్‌కి ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ లభించింది. "పండ్ల తోటల పంటల కోసం ట్రాక్టర్ మౌంటెడ్ రౌండ్ బేసిన్ మేకర్ కమ్ ఫర్టి లైజర్ అప్లికేటర్ "అనే అంశంపై ఆయన సమర్పిం చిన థీసిస్‌కు ప్రతిష్టా త్మకమైన ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యా లయం, లాం, గుంటూరు, ఆంధ్ర ప్రదేశ్ ఇటీవల డాక్టర్‌ని ప్రకటించిందని ఆదిత్య యూనివర్సిటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ ఎన్ సతీష్ రెడ్డి తెలిపారు. వినా యక్ గత కొంత కాలంగా అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసరుగా సేవలందిస్తున్నారు. ఈ సందర్భంగా వినాయక్ కి ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ ఎన్ శేషారెడ్డి, యూనివర్సిటీ ప్రో ఛాన్సలర్ డా ఎన్ సతీష్ రెడ్డి, డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ ఎం శ్రీనివాస్ రెడ్డి, ప్రో వైస్ ఛాన్స లర్ డాక్టర్ రమాశ్రీ, అసోసియేట్ డీన్ డాక్టర్ ఎంవి రాజేష్ మరియు విభాగా ధిపతి డాక్టర్ కృష్ణ కాంత్, ఉపాధ్యాయ సిబ్బంది అభినందనలు తెలిపారు.

శ్రీనివాసా కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు

విశాలాంధ్ర - కాట్రేనికోన : చెయ్యేరు శ్రీనివాసా అటానమస్ ఇంజనీ రింగ్ కళాశాలలో బీటెక్ మొదటి సంవ త్సరం విద్యార్థుల ఫ్రెషర్స్ డే దినోత్సవ వేడుకల్ని కళాశాల చైర్మన్ రామచంద్ర రాజు, సెక్రెటరీ కరస్పాండెంట్ డివిఎన్ ఎస్ వర్మ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారం భించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్యున్నత ప్రమాణాలతో కూడిన శ్రీనివాసా అటానమస్ ఇంజనీరింగ్ కళాశాల అనతి కాలములోనే నేక్ గ్రేడ్ అటానమస్ హోదాతో విద్యావ్యవస్థలో నూతన ఒరవడికి నాంది పలికిం దని అన్నారు. సభాధ్యక్షులు, కళాశాల ప్రిన్స్‌పాల్ శ్రీనివాసు కుమార్ మాట్లా డుతూ, సమున్నత లక్ష్యమును నిర్దేశించుకుని, ఆధునిక సాంకేతికత మేళవిం పుతో పరిశోధనా దృక్పథం పెంపొందించుట ద్వారా దేశాభివృద్ధిలో కీలక భూమిక నిర్వర్తించవలెనని దిశా నిర్దేశం చేసారు. ముఖ్యఅతిథిగా జేఎన్టీయూకే పరిశోధనల విభాగాధిపతి రవీం ద్ర విచ్చేసి మాట్లాడారు. మరో ముఖ్య అతిథి గా అమలాపురం డీఎస్పీ టిఎస్ ఆర్‌కె ప్రసాద్ విచ్చేసి విద్యార్థుల్ని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమ శిక్షతో కూడిన విద్యతో బాటు, విద్యార్థులను సోషల్ మీడియాకు దూరంగా ఉండి ఉన్నత శిఖరాన్ని అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమాలో పాలకవర్గ సభ్యులు సందీప్, కళాశాల విద్యా శాఖాధిపతి డాక్టర్ జయలక్ష్మి, వివిధ విభాగాల అధ్యాపకులు, అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

లక్ష్మీపురం మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే సత్యప్రభ పరామర్శ

విశాలాంధ్ర - ఏలేశ్వరం : నిన్న ఏలేరు వాగులో తమ ఇంటి నిర్మాణంకు ఇసుక తీసే క్రమంలో ప్రమాదవశాత్తూ కాలువలో గల్లంతైన ఏలేశ్వరం మండలం తూర్పు లక్ష్మీపురం గ్రామానికి చెందిన బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ శనివారం మధ్యాహ్నం పరామర్శించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నిన్న అడ్డతీగల మండలంలో జరిగిన ఈ ప్రమాద ఘటన అత్యం త దురదృష్టకరమని, ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు, సహాయం చేయటా నికి వెళ్లిన మరో గిరిజన సోదరుడు మృతి చెందటం చాలా బాధాకరమని అన్నారు. మృతుల కుంటుంబాలకు ఒక్కొక్కరికీ ప్రభుత్వం తరపున 5 లక్షల రూపాయల చొప్పున ఎక్స్ గ్రేషియా, ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చారు. ఇలాంటి ఘట నలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏలేశ్వరం ఎంపీపీ గొల్లపల్లి నరసింహ మూర్తి, కౌన్సిలర్ చలమయ్య స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వీధి లైట్లు ఏర్పాటుపై హర్షం

విశాలాంధ్ర - రాజోలు : రాజోలు నియోజక వర్గంలో ప్రధాన వాణిజ్య కేంద్రమైన తాటిపాక సెంట ర్‌లో మార్కెట్ వద్ద గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో 13 ఏళ్ల తరువాత వీదన లైట్లు ఏర్పాటు చేశారు. దీం తో వ్యాపారస్తులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ ఆదేశాలతో గ్రామ సర్పంచ్ కోటపల్లి రత్నమాల ఆధ్వర్యంలో మార్కెట్‌లో లైట్లు ఏర్పాటు చేసామని గ్రామ పంచాయతీ కార్యదర్శి తాడి ఏసు తెలిపారు. నిత్యం పారిశుధ్య కార్మికులతో శానిటేషన్ పనులు చేస్తున్నాము. గ్రామంలో తాగునీటి ఇబ్బం దులు లేకుండా చర్యలు చేపట్టామని ఆయన తెలిపారు.

గురుకుల వసతి గృహ సమస్యలను

పవన్ దృష్టికి తీసుకెళతాం : జనసేన రమేష్

విశాలాంధ్ర - జగ్గంపేట : గురుకుల వసతి గృహంలోని సమస్య లను ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్తామని జనసేన పార్టీ నియో జకవర్గ ఇంచార్జి తుమ్మలపల్లి రమేష్ వెల్లడించారు. స్థానిక డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సాంఘిక సంక్షేమ మహిళ గురుకుల పాఠశాలను ఆయన శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా గురు కుల పాఠశా లలోని సమస్యలను ఉపాధ్యాయులను, విద్యార్థిను లను అడిగి తెలుసుకున్నారు. క్లాస్ రూమ్స్‌లో విద్యార్థులు నేలపై కూర్చుంటున్నారని 250 బెంచీలు కావాలని, పడుకునేందుకు బెడ్స్ ఏర్పాటు చేయాలని తుమ్మలపల్లిని వారు కోరారు. పాఠశాల గ్రౌండ్ అంతా తుప్పలు పట్టి విషపురుగుకు సంచరి స్తున్నా యని చెప్పడంతో వెం టనే ఉపాధి హామీ ఏపీఓ ఫోన్ చేసి కొట్టించాల న్నారు. అనంతరం రమేష్ మీడియా తో మాట్లా డుతూ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు నియోజకవర్గంలో ఉన్న సాంఘిక సంక్షేమ పాఠశాలను సందర్శిస్తున్నా మన్నారు. విద్యా ర్థులు కూర్చోవడానికి బెంచీలు ఏర్పాటు చేయాలని డిసిఓను కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో రామవరం ఎంపిటిసి దొడ్డ శ్రీను, జగ్గంపేట జన సేన పార్టీ మండల అధ్యక్షులు రామకృష్ణ, మాదారపు వీరబాబు, రాజనాల శ్రీను, గంగాధర్, సూరపురెడ్డి నరేష్, చిన్న, రమణ, బుజ్జి, పాల్గొన్నారు.

కోటిదీపాల గోడపత్రికలు ఆవిష్కరణ

విశాలాంధ్ర - ఆలమూరు : ప్రతి ఏటా ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న మండ లంలోని నర్సిపూడిలో శ్రీలక్ష్మీనారాయణ స్వామి వారి క్షీరాబ్ధి ద్వాదశి కోటి దీపాల మహో త్సవం గోడపత్రికను ప్రముఖ పారిశ్రామిక వేత్త, శ్రీమురళీకృష్ణ సంస్థల అధినేత, కొత్త పేట నియోజకవర్గ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వంటిపల్లి పాపారావు శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాపారావు స్వగృహంలో నిర్వా హక కమిటీ, గ్రామ పెద్దల ఏర్పా ట్లు చేసుకున్నారు. ముందుగా వారందరి ఆధ్వర్యంలో పాపారావును ఘనంగా సన్మా నించారు. అలాగే ఈనెల 13వ తేదీన జరగ బోయే కోటి దీపాల మహోత్సవానికి తప్పక హాజరు కావాలని వారు పాపారావును కోరారు.

ఆదిత్యలో షి స్పీక్స్ క్లబ్ ప్రారంభం

విశాలాంధ్ర - గండేపల్లి : ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల ఐసీసీ విభాగం వారు షి స్పీక్స్ అనే క్లబ్ ను ప్రారంభించి దానిలో భాగంగా కళాశాలలో క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ లో 30 లక్షల ప్యాకేజ్ వచ్చిన విద్యార్థినిలకు సన్మానించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రిన్స్‌పాల్ డా ఆదిరెడ్డి రమేష్, డీన్ అడ్మినిస్ట్రేషన్ డా వైకెవిఎస్ సుబ్బారావు, డీన్ కెరీర్ గైడెన్స్ డా కిషోర్, డీన్ డా సంజీవ్, డీన్ అకాడెమిక్, డా రవి కుమార్, డీన్ ఆర్. ఁ డి డా రాఘవేంద్ర రావు మరియు ప్రిసైడింగ్ ఆఫీసర్ ఎస్ శ్వేతా రాధా పాల్గొన్నారు. ఈ క్లబ్ యొక్క ఉపయోగాలు కళాశాల ప్రిన్స్‌పాల్ డా ఆదిరెడ్డి రమేష్ విద్యార్థులకు వివరించారు. షి స్పీక్స్ లోగో కాంపిటీషన్ నిర్వహించారు.

బెల్ట్ షాపులపై దాడి : ఇద్దరు అరెస్టు

విశాలాంధ్ర - ఆలమూరు : ఆలమూరు ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని ఆలమూరు, కపిలేశ్వర పురం మండలాల్లోని వివిధ గ్రామాల్లో అనధికారికంగా మద్యం బాటిళ్లు విక్రయిస్తున్న స్థావరాలపై పోలీసులు దాడులు నిర్వహించారు. ఆలమూరు ఎక్సైజ్ సీఐ జిడి నాగేశ్వరరావు కథనం ప్రకారం చెముడులంక లోని స్థానిక బస్టాండు సమీపంలోని హైవే పక్కన ఒక షెడ్‌లో అనధికారికంగా మద్యాన్ని విక్రయిస్తున్నారని సమాచారం మేరకు స్థానిక ఎక్సైజ్ పోలీసులు శు క్రవారం రాత్రి దాడులు నిర్వహించారు. ఈదాడిలో ఎనిమిది మద్యం బాటిళ్ల ను స్వాధీనం చేసుకుని బెల్ట్ షాపు నడుపుతున్న ఎన్ సీతారామయ్యను అరెస్ట్ చేశారు. అలాగే కపిలేశ్వరపురంలో బెల్ట్ షాపును ఏర్పాటు చేసి మద్యాన్ని విక్రయిస్తున్న ఎన్ తమ్మయ్యను శనివారం అరెస్టు చేసి అతని దగ్గర ఉన్న 12 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు. ఈమేరకు ఎక్సైజ్ ఎస్సై పి రాంబాబు కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలమూరు ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ నాగేశ్వరరావు హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం నిబంధనలు మేరకు అనుమతి ఇచ్చిన షాపులలో మినహా మిగతా ప్రదేశాల్లో మద్యం విక్రయించరాదన్నారు.

సంస్కృతి సంప్రదాయాల సమాహారం శిల్పరామం

విశాలాంధ్ర - కాకినాడ : సంస్కృతిక కార్యక్రమంలో భాగంగా శ్రీనికేతన్ ఐడియల్ స్కూల్ విరవ నుంచి వచ్చిన విద్యార్థులు శిల్ప రామంను సందర్శించి ఆటల పాటలతో ఆనందంగా సందడి చేశారు. స్కూల్ కరెస్పాండెంట్ ఖు రాంమోహనరావు మాట్లాడుతూ చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణంలో పిల్లలు ఆనందంగా గడిపారని వ్యక్తం చేశారు. శిల్పరామం ఇంచార్జి ఏఓ ఎ మోహన్ తేజ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు ఆటల్లో, పాటల్లో మరింత రాణించాలని తెలిపారు. ఈరోజు మమత స్కూల్ పిఠాపురం వారి సౌజన్యంతో సాయంత్రం 4 గంటలకు సంస్కృతిక కార్యక్రమాలు జరుగు తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనికేతన్ ఐడియల్ స్కూల్ ఉపాధ్యా యులు, శిల్పరామం సిబ్బంది, సందర్శకులు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

కాకినాడ కేంద్రంగా పీపుల్స్ వరల్డ్ కమిషన్

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ కేంద్రంగా పీపుల్స్ వరల్డ్ కమీషన్ ఆన్ డ్రాఫ్ట్ అండ్ ఫ్లడ్ పని చేసే విధంగా భవిష్యత్ కార్యాచరణ జరుగుతుందని సంస్థ జాతీయ కన్వీనర్ బొలిశెట్టి సత్యనారాయణ పేర్కొన్నారు. శనివారం కిరణ్ కంటి ఆసుపత్రి మీటింగ్ హాలులో సంస్థ ముఖ్య సలహాదారు డాక్టర్ సంకురాత్రి చంద్రశేఖర్ అధ్యక్షతన కాకినాడ జిల్లా చాప్టర్ సమావేశాన్ని జిల్లా కన్వీనర్ ప్రెసింగి ఆదినారాయణ నిర్వహించారు. కాకినాడ సామర్లకోట ఉప్పుటేరు కెనాల్ ప్రక్షాళన ఓం భవనం ప్రగతి ఎంఎస్ఎన్ చార్టీస్ పరిరక్షణ శాంతి ఆశ్రమం అభివృద్ధి బుడమేరు వాగు వరదల అంశాలను ప్రధానంగా చర్చిం చారు. సంబధిత అంశాలపై నాలుగు కమిటీలను జిల్లా ప్రతినిధులతో నియ మించారు. ప్రతి నెల జిల్లా సమావేశం నిర్వహణ చేయాలని తీర్మానించారు. పర్యావరణ హితం ముంపునివారణ, కరువువిముక్తి, ఆధ్యాత్మిక, చారిత్రాత్మక, ప్రకృతి, వారసత్వ సంపదలను గుర్తించి పరిరక్షించే చర్యలకు పీపుల్స్ వరల్డ్ కమీషన్ ఆన్ డ్రాఫ్ట్ అండ్ ఫ్లడ్ జాతీయ ప్రభుత్వేతర సంస్థ సేవలందిస్తుందని డాక్టర్ చంద్రశేఖర్ పేర్కొన్నారు. ప్రధాన అంశాలపై ఏర్పాటైన నాలుగు కమి టీలు కార్యాచరణ నివేదికలను అందిస్తారన్నారు. జిల్లా చాప్టర్ అధ్యక్షులుగా పద్మశ్రీ డాక్టర్ సంకురాత్రి చంద్రశేఖర్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ప్రెసింగి ఆది నారాయణ, ఉపాధ్యక్షులుగా లక్కరాజు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ చిట్ల కిరణ్ కుమార్, కార్యదర్శిగా దూసర్లపూడి రమణరాజు, ట్రెజరర్‌గా నందమూరి వినోద్ కుమార్, గౌరవ సభ్యులుగా చిలుకూరి రాంకుమార్, కోకా మృత్యుంజయరావు, సీమకుర్తి సురేఖ, డాక్టర్ శాంతి విజయ పాల్, ఎపిజె విను, నందిగం కిషోర్ కుమార్, ఆలపాటి శ్రీనివాసరావు, వక్కలంక రామకృష్ణ, చిక్కాల సుబ్రహ్మణ్యే శ్వర రావు, దుగ్గన బాబ్జీ, ఆకుల ప్రవీణ్ ఎన్నికయ్యారు. పులి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులు పౌష్టికాహార సమతుల్యత పాటించాలి



విశాలాంధ్ర - కాకినాడ : గర్భిణులు పౌష్టికాహార సమతుల్యత పాటించాలని మంచి పౌష్టికా హారం తీసుకోవాలని తెలుగుదేశం రాష్ట్ర ఆరోగ్య విభాగ కార్యనిర్వాహక కార్యదర్శి అలయన్స్ క్లబ్స్ ఇంటర్నే షనల్ కమిటీ చైర్మన్ అల్లె డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. కాజులూరు మండలం గొల్లపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అలయన్స్ క్లబ్ ఆఫ్ గొల్లపాలెం లీలా కళ్యాణి సాధన క్లబ్ అధ్యక్షులు అల్లె పుష్పలత గర్భిణులకు పౌష్టికాహార పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా అలయన్స్ గవర్నర్ వనం శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి నెల క్రమం తప్పకుండా ఆసుపత్రికి వచ్చి చూపించుకోవాలని చిన్నచిన్న వ్యాయామాలు కూడా చేయాలని చెప్పారు. ఆసుపత్రి వైద్యులు డాక్టర్ ఎన్ సౌజన్య మాట్లాడుతూ మనకి అందుబాటులో ఉండే పౌష్టికాహారాన్ని ప్రతి ఒక్కరు తీసుకోవాలన్నారు. గొల్లపాలెం పీహెచ్సి సౌజన్య ఎజూప్రసీ వైకుంఠరావు, గొల్లపాలెం పీహెచ్సి హెల్త్ అసిస్టెంట్స్ మేల్ ఆశాలు, లీలా కళ్యాణి, సాధన గొల్లపాలెం క్లబ్ అధ్యక్షురాలు సలాది పుష్పావతి, వెంకటేశ్వర్రావు, సురేష్ బాబు, పబ్బినీడి లక్ష్మీ, లక్ష్మి, సత్తిబాబు, పద్మా, రామ్, అధ్యక్షులు శివకుమార్, కోశాధికారి ప్రసాద్ పాల్గొన్నారు.

ఘనంగా కార్తీక వనసమారాధన

విశాలాంధ్ర - అనపర్తి : కార్తీక మాసం పురస్కరించుకొని ఓం శక్తి సత్సంగ సభ్యులు, త్రిశక్తి పీఠం ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధన ఘనంగా నిర్వహించారు. గురువారం స్థానిక జిబిఆర్ కళాశాల ఎదురుగా పాత తోటలో తొలిత ఉసిరి చెట్టు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ ప్రాంతమంతా వన సమారాధనకు విచ్చేసిన భక్తులతో సందడి నెలకొంది.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆదిలక్ష్మి దంపతులు, మాజీ జెడ్పీటీసీ కర్రి ధర్మారెడ్డి (దొరబాబు), మేడపాటి వెంకట రమణారెడ్డి, సత్తి రామారెడ్డి,మేడపాటి శివశంకర్ రెడ్డి, సత్తి విశ్వనాథరెడ్డి, మిలటరీ రెడ్డి,ఓం శక్తి సత్సంగం, త్రిశక్తి పీఠం సభ్యులు, ఇంకా పలువురు ప్రముఖులు,వివిధ పార్టీల నేతలు పాల్గొన్నారు.

నేడు రెడ్డి కార్తీక వన సమారాధనకు మంత్రులు, ఎమ్మెల్యే

విశాలాంధ్ర -అనపర్తి : కోస్తాంధ్ర రెడ్డి సంక్షేమ సంఘం, రెడ్డి హెల్ప్ హెల్ప్ లైన్ ఆధ్వర్యంలో నవంబర్ 10(నేడు) ఉదయం 9 గంటల నుండి రెడ్డి కుటుంబ సభ్యులకు వనసమారాధన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని కోస్తాంధ్ర రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు కర్రి త్రినాథ్ రెడ్డి, యువ జన సంఘం అధ్యక్షులు తాడి చంద్రశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సత్తి వీర్రెడ్డి, కోశాధికారి మల్లిడి సూరారెడ్డి తెలిపారు.సోమవారం త్రినాధ్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ విశిష్ట అతిథులుగా రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి ఎం రాంప్రసాద్ రెడ్డి, ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి, ఎమ్మెల్యేలు బివి జయ నాగేశ్వర్ రెడ్డి, బుడ్డా రాజశేఖర్ రెడ్డి, ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి,భూమా అఖిల ప్రియా రెడ్డి,జూల కంటి బ్రహ్మానందరెడ్డి, జెసి అస్మిత్ రెడ్డి, మాజీ మంత్రి ఏరాసు ప్రతాపరెడ్డి, సెంట్రల్ కాటన్ బోర్డ్ మాజీ డైరెక్టర్ చింతకుంట శ్రీనివాసరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు చిర్ల జగ్గి రెడ్డి, నల్లమిల్లి శేషారెడ్డి, ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి హాజరౌతారని చెప్పారు. అదేవిధంగా ఉదయం తొమ్మిది గంటల నుండి శ్రీపురం లే అవుట్ దగ్గర, దుప్పలపూడి సబ్ స్టేషన్ వెనుక గల నేషనల్ వెంకట రెడ్డి మామిడ తోటలో వన సమారాధనా కార్యక్రమం జరుగుతుందని సాయంత్రం 4 గంటల వరకు పలు సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించడంతో పాటు బంపర్ డ్రా లో గెలిచిన విజేతలకు విలువైన బహుమతులు అందచేస్తామని వన సమారాధన ఆహ్వాన కమిటీ తెలిపింది.

ఓటరు నమోదు ప్రత్యేక శిబిరాన్ని సందర్శించిన కలెక్టరు ప్రశాంతి, జెసి చిన్న రాముడు

విశాలాంధ్ర - తూర్పుగోదావరి : ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు మేరకు స్పెషల్ సమ్మరీ డివిజన్లో భాగంగా ఓటర్ నమోదు నిమిత్తము ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి తెలిపారు. శనివారం సాయంత్రం స్థానిక తొర్రేడు మండల ప్రజా పరిషత్ హై స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన శిబిరాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటు హక్కు లేని ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని లక్ష్యంతో ప్రత్యేక సమ్మరీ రివిజన్ చేపట్టడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా 18 ఏళ్ల ప్రతి ఒక్కరు ఓటుకు కోసం తమ పేరు నమోదు చేసుకోవాలని సంబంధిత ఓటర్ నమోదు కేంద్రాల్లో ఫారం సిక్స్ అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. కొత్తగా ఓటర్ నమోదు తో పాటు , చిరునామా మార్పు పేరులో తప్పులు మార్పులు చేర్పులు కూడా చేపట్టడం జరుగుతుందన్నారు. ఇందుకోసం నిర్దిష్ట ఫారం లో దరఖాస్తు చేసుకునేందుకు వీలుందని తెలిపారు. 18 ఏళ్ల నిండిన యువ వాటర్ లకు ఇది ఏడాది నాలుగు సార్లు ఫోటోకు నమోదుకు అవకాశం కల్పిస్తున్నట్లు ప్రశాంతి తెలిపారు. బీరువా రిజిస్టర్ పరిశీలించడం జరిగింది.కలెక్టర్ వెంట జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు ఆర్ డి ఓ ఆర్ .కృష్ణ నాయక్ లు పాల్గొన్నారు

గోవు తులాభారంలో ఎమ్మెల్యే దంపతులు

విశాలాంధ్ర - పెదపూడి : కార్తీక మాసం పురస్కరించుకు ఇల్లపల్లి 108 స్తంభాల గుడి వద్ద నిర్వహించిన గోవు తులాభారంలో ఎమ్మెల్యే నల్లమిల్లి రామ కృష్ణారెడ్డి మహాలక్ష్మి దంపతులు పాల్గొని శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వంగలపూడి ర్యాంపు నుంచి ట్రాక్టర్లుతో ఇసుక తరలించవచ్చు

- ర్యాంపులో ఇసుక చార్జీల బోర్డు ఏర్పాటు చేయాలి
- వచ్చిన లారీలను త్వరిత గతిన లోడింగ్ చేయాలి
- జిల్లా కలెక్టర్ ప్రశాంతి

విశాలాంధ్ర - సీతానగరం: వంగలపూడి ర్యాంపు నుండి ట్రాక్టర్లు ద్వారా ఇసుక తరలించవచ్చు తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి అన్నారు. మండలంలోని వంగలపూడి ఓపెన్ ఇసుక ర్యాంపును శనివారం జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి, జాయింట్ కలెక్టర్ చిన రాయుడు, సబ్ కలెక్టర్ కృష్ణ నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా స్థానికులు ఈ ర్యాంపు నుండి ఇసుక తరలించడం నేరం అంటూ వి ఆర్ ఓ అడ్డుకుంటున్నారు అని అన్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ రాష్ట్ర ప్రభుత్వం సిఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఏ ఇసుక ర్యాంపు నుండైన పంచాయితీ కార్యదర్శి వద్ద నుండి అవసరమైన ధ్రువ పత్రం తీసుకుని ఉచితంగా ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తరలించుకోవచ్చు అని దీనిని అడ్డుకునే అధికారం ఎవరికీ లేదు అని అన్నారు. అలాగే ఈ వంగలపూడి ర్యాంపు కూడా ఓపెన్ ఇసుక ర్యాంపు అని సమాధానం ఇచ్చి అధికారులను ఎందుకు అడ్డుకుంటున్నారు అంటూ ప్రశ్నించారు. ఉదయం 6 నుండి సాయంత్రం 6 గంటల వరకూ జట్టు కూలీల ద్వారా మాత్రమే డంపింగ్ చేయాలని అన్నారు. వచ్చిన లారీలను ఎప్పటి కప్పుడు పంపించేయాలని ఆదేశించారు. ర్యాంపులో రెండు కౌంటర్లను ఏర్పాటు చేసి ఒకటి ఆఫ్ లైన్, రెండు ఆన్లైన్‌గా ఉంచాలని ఆదేశించారు. అలాగే ర్యాంపులో ఇసుక చార్జీలు బోర్డును వెంటనే ఏర్పాటు చేయాలని జాయింట్ కలెక్టర్ చిన్న రాయుడు ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన రాంపులలో తప్ప ఇసుక ర్యాంపులో ఇసుక తరలించిన చట్ట రీత్యా వ్యతిరేకమని అన్నారు. అలాగే మండలంలో ఎక్కడైనా ఇసుక నిల్వలు ఉంచితే రెవిన్యూ అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించి కేసులు నమోదు చేయాలని సబ్ కలెక్టర్ కృష్ణ నాయక్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఏ శ్రీనివాస్, వి ఆర్ ఓ బాబురావు, మైన్స్ ఏ డీ, వి ఆర్ ఏలు, ర్యాంపు గుత్తేదారుడు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కాకినాడ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్‌గా తుమ్మల బాబు

విశాలాంధ్ర - సామర్లకోట : సామర్లకోట రెండో జాబితా నామినేటెడ్ పోస్టుల్లో కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్‌గా తుమ్మల రామస్వామి బాబును చైర్మన్‌గా నియమించారు. పెద్దాపురం నియోజకవర్గం పులిమేర గ్రామానికి చెందిన తుమ్మల బాబు అప్పుడు చిరంజీవి పెట్టిన ప్రజారాజ్యం పార్టీలో తూర్పుగోదావరి జిల్లా యువరాజ్యం అధ్యక్షుడిగా పనిచేసే పవన్ కళ్యాణ్ దృష్టిలో మంచి పేరు సంపాదించుకున్నారు. జనసేన పార్టీ స్థాపించినప్పటి నుండి అహర్నిశాల కష్టపడుతూ పార్టీ క్యాడర్ను ఉత్తేజపరుస్తూ ప్రజల్లో ఎక్కువగా ఉంటూ జనసేన పార్టీకి గుర్తింపు తీసుకురావడంతో 2019 ఎన్నికల్లో పెద్దాపురం నియోజకవర్గం జనసేన శాసనసభ అభ్యర్థిగా పోటీ చేసి సుమారు 30 వేల ఓట్లు సాధించారు. శాసనసభ అభ్యర్థిగా ఓడిపోయినప్పటికీ జనసేన పార్టీ కోసం కష్టపడుతూ పవన్ కళ్యాణ్ వెంట ఉంటూ పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చే ప్రతి పార్టీ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లడంలో ముందున్నారు. మొన్న జరిగిన శాసనసభ ఎన్నికల్లో టిక్కెట్ ఆశించినప్పటికీ కూటమి సీట్ల సర్దుబాటులో భాగంగా నిమ్మకాయల చినరాజప్పకు తెలుగుదేశం పార్టీ తరపున మూడోసారి అవకాశం రావడంతో ఆయన గెలుపునకు జనసేన పార్టీ క్యాడర్ అంతా పనిచేసేలా తుమ్మల బాబు తన భుజస్కందాలపై వేసుకుని రాజప్పను గెలిపించారు. అనంతరం కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడిగా తుమ్మల బాబులు నియమిస్తూ పవన్ కళ్యాణ్ ప్రకటించారు. అప్పటి నుండి ఇప్పటి వరకు ప్రతి కార్యక్రమంలోని పాల్గొంటూ కూటమి పార్టీ చేస్తున్న అనేక కార్యక్రమాలలో స్థానిక శాసనసభ్యులతో కలిసి జిల్లాలోని ముందుకు తీసుకెళుతున్నారు. తుమ్మల బాబుకు కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్‌గా నియమించడంతో జిల్లాలోని నాయకులు పార్టీ క్యాడర్ ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేసి తుమ్మల బాబుకు అభినందనలు తెలియజేశారు.

ప్రగతిలో సైబర్ సెక్యూరిటీ నెట్వర్కింగ్‌పై వర్క్ షాప్

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం సూరంపాలెం ప్రగతి ఇంజనీరింగ్ కళాశాల ఐట, సైబర్ సెక్యూరిటీ వాభాగల వారు తమ మొదటి సంవత్సర విద్యార్థిని, విద్యార్థులకు స్ప్రైరో సెక్యూరిటీ సోల్యూషన్స్ సహకారంతో "సైబర్ సెక్యూరిటీ నెట్వర్కింగ్" అను అంశము పై మూడు రోజుల పాటు వర్క్ షాప్ నిర్వహించారని, దీనికి ముఖ్య అతిథిగా చైతన్య రాణి సిఇఓ, స్ప్రైరో సెక్యూరిటీ సోల్యూషన్స్ వారు విచ్చేశారని కళాశాల చైర్మన్ డా కృష్ణారావు తెలియచేసారు. ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం లో విద్యార్థులు సైబర్ సెక్యూరిటీస్, నెట్వర్కింగ్‌లలో ఉండే వివిధ ప్రక్రియలను ప్రాజెక్ట్ చేయుటకు అనుసరించవలసిన ప్రణాళికలను నిశితముగా అనుభవ పూర్వకముగా నేర్చుకున్నారని, ఈ కార్యక్రమములు విద్యార్థులలో సాంకేతిక ప్రతిభను పెంపొందించడానికి ఎంతగానో దోహదపడతాయని అన్నారు. ముఖ్య అతిథి చైతన్య రాణి, సిఇఓ, స్ప్రైరో సెక్యూరిటీ సోల్యూషన్స్ మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యార్థులు పెంపొందించుకోవడం ద్వారా ఉద్యోగ అవకాశాలు సాధించడానికి ఉపయోగపడతాయని అన్నారు. కళాశాల డైరెక్టర్ మానేజ్మెంట్ ఎంవి హరనాధబాబు, వైస్ ప్రెసిడెంట్ సతీష్, డా కె సత్య నారాయణ, డా జి నరేష్, ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలి

- వైద్యులు నిర్లక్ష్యానికి తావు లేకుండా విధులు నిర్వహించాలి
- బెస్ట్ ఆస్పత్రిగా తీర్చిదిద్దేందుకు సమన్వయంతో పనిచేయాలి
- సిటీ శాసనసభ్యులు ఆదిరెడ్డి వాసు

విశాలాంధ్ర ,- రాజమహేంద్రవరం సిటీ : ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సిటీ శాసనసభ్యుల ఆదిరెడ్డి వాసు పేర్కొన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిని సిటీ శాసనసభ్యులు ఆదిరెడ్డి వాసు స్థానిక నాయకులతో కలిసి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రిలోని ప్రతి వార్డుకు తిరుగుతూ చికిత్స పొందుతున్న రోగులను పరామర్శిస్తూ వైద్యులు వైద్య సిబ్బందికి అందిస్తున్న ఆరోగ్య సేవల పై రోగులను అడిగి తెలుసుకున్నారు. వైద్యులు వైద్య సిబ్బంది అధికారులు సమన్వయంతో ఆసుపత్రికి చికిత్స కోసం వచ్చే వారందరికీ మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. నిర్లక్ష్యం అవినీతికి తావు లేకుండా ఉండాలన్నదే కూటమి ప్రభుత్వం ప్రధాన లక్ష్యం అన్నారు. జిల్లా కలెక్టర్ వారితో చర్చించి వైద్య స్పెషలిస్టులను అపాయింట్మెంట్ చేసే విధంగా చర్యలు చేపడతామన్నారు. ఆసుపత్రి అభివృద్ధికి ఏపీ పేపర్ మిల్లు, హార్లిక్స్ ఫ్యాక్టరీ, గైల్ ఆర్థిక సహాయాన్ని కోరమన్నారు. గత ఐదేళ్ల కాలంలో కాంట్రాక్టర్లు పనులు చేయకుండా నిధులను మంజూరు చేసుకున్నారని తెలిపారు. మెడికల్ కళాశాల, ఆసుపత్రి అనుసంధానంతో వైద్య సహాయం కొరకు వచ్చే రోగులందరికీ మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. దాతల సహకారంతో సుమారు రూ. 3.5 లక్షల ఆసుపత్రికి ఫ్రీజర్స్ అందించామన్నారు. జి జి హెచ్ ను బెస్ట్ ఆస్పత్రిగా తీర్చిదిద్దే విధంగా ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి పేద ప్రజలకు వైద్య సేవలు అందించాలనే ఆశయంతో ఆసుపత్రిలో అనేక మౌలిక సదుపాయాలను కల్పించామన్నారు. ప్రభుత్వ వైద్యులు పేద ప్రజలకు వైద్య సహాయాన్ని అందించడంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించిన అటువంటి వైద్యులపై కమిటీ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.శాసనసభ్యులు ఆదిరెడ్డి వాసు వెంట స్థానిక నాయకులు వైద్యాధికారుల వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్. కె వి టి డిగ్రీ కళాశాలలో బాల్ బాడ్మింటన్ ఛాంపియన్ షిప్ ప్రారంభం

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : విద్యార్థి దశ నుండీ పోటీ తత్వాన్ని అలవరచుకోవాలని , పోటీలో పాల్గొనడమే విజయం అని జిల్లా పాఠశాల విద్యా శాఖాధికారి కె వాసుదేవరావు అన్నారు. శనివారం స్థానిక ఎస్ కె వి టి డిగ్రీ కళాశాల క్రీడా మైదానం లో 68 వ అంతర్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వాసుదేవ రావు మాట్లాడుతూ బాల్ బాడ్మింటన్ రాష్ట్ర స్థాయి పోటీలు తూర్పు గోదావరి జిల్లాలో నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. తాను తూర్పుగోదావరి జిల్లా లో ఏ పాఠశాలకు విజిట్‌కు వెళ్లినా ఒకో ఆటలో ఒక విజేత కనిపించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఆటల పోటీలలో సాధించిన సర్టిఫికెట్స్ ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించేందుకు ఉపకరిస్తాయన్నారు. పోటీతత్వంతో ముందుకు వెళ్లి, ఉన్నతికి రావాలని, రాష్ట్ర ఖ్యాతిని ఇనుమడించలన్నారు.68 వ అంతర్ జిల్లాల బాల్ బాడ్మింటన్ ఛాంపియన్ షిప్ పోటీలకు రాష్ట్రం లోని 13 జిల్లాల నుండీ 13 బ్యాచ్ లు పోటీకి వచ్చాయని, రెండు రోజులు పాటు ఈ పోటీలు జరుగుతాయని సభాధ్యక్షులు, అర్బన్‌రేంజ్ డిఐ. బి. దిలీప్ కుమార్ తెలిపారు. క్రీడాకారులకు వసతి, భోజన సౌకర్యాలు ఏర్పాటు చేశారు. ఉపాధ్యాయిని రమాదేవి వ్యాఖ్యాతగా వ్యవహరించారు.

చట్టాలపై అవగాహన తప్పనిసరి

సీనియర్ సివిల్ జడ్జి ఎం బాబు

విశాలాంధ్ర - పిఠాపురం : నేటి సమాజంలో ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన తప్పనిసరిగా చేసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి ఎం బాబు అన్నారు. పిఠాపురం మండలం కుమారపురం గ్రామం దళిత వాడలో శనివారం నిర్వహించిన న్యాయ సేవ దినోత్సవంలో భాగంగా మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన న్యాయ అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. న్యాయపరమైన చట్టాలపై అవగాహన కల్పిస్తూ పలు సలహాలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నల్లా రాంబాబు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు మేరుగ రాజారావు, ఉప సర్పంచ్ బి వీర్రాజు, మాజీ సర్పంచ్ ఎం జగ్గారావు, న్యాయవాదులు బివికే బాబు, బి ఏసురత్నం, వై శ్రీనివాస్, కొంగు నూకరాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి జనవాణి చక్కటి వేదిక

కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి

విశాలాంధ్ర - రాజానగరం : ప్రజా సమస్యల పరిష్కారానికి జనవాణి చక్కటి వేదికగా నిలుస్తున్నాయని జనసేన నా సేన నా వంతు కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి అన్నారు. మండలంలోని ముక్కినాడ గ్రామంలో శనివారం జరిగిన జనవాణి కార్యక్రమానికి జనసేన పార్టీ నా సేన నా వంతు కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై ప్రజలు అందించిన వివిధ అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బల రామకృష్ణ అడుగులు వేస్తున్నారన్నారు. గత ప్రభుత్వం హయంలో భారీగా కోట్ల రూపాయల అవినీతి జరిగాయని ఆరోపించారు. పలు సమస్యలతో ఇబ్బంది పదుతున్న ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్య క్రమంలో శ్రీకృష్ణపట్నం గ్రామ సర్పంచ్ కిమిడి శ్రీరామ్, నాయకులు దేశాల శ్రీను, ద్వారంపూడి నాగ మూనేశ్వరరావు,తోట రామకృష్ణ, ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి నేనున్నానంటూ 'పలివెల'

విశాలాంధ్ర - సీతానగరం: షార్ట్ సర్క్యూట్ కారణంగా సర్వం కోల్పోయిన బాధిత కుటుంబానికి నేనున్నానంటూ రాష్ట్ర కార్యదర్శి పలివెల వీంబాబు సహాయం అందించారు. మండలంలో సింగవరం గ్రామానికి చెందిన చిర్రోతు సీతా రత్నం అనే వృద్ధురాలి తాటాకిల్లు విద్యుత్ షార్ట్ అయ్యి తాటాకిల్లు దగ్ధ మయింది. వీరబాబు 25 రూపాయలు ఆర్థిక సాయం అందించారు. రూ. 10వేల బియ్యం, నిత్య అవసరాలు అందించి. 15 వేల రూపాయలు నగదును అందించారు. నియోజకవర్గ సీపీఐ ఎంఎల్ మహిళా నాయ కురాలు పలివెల జ్యోతి, జిల్లా కమిటీ నెంబర్ చిట్టి స్వామి,మండల అధ్యక్షుడు నాగ రాజు, మండల కమిటీనెంబర్ రాధ, గ్రామసర్పంచ్ చినపోసియ్య పాల్గొన్నారు.

మంత్రి సుభాష్‌కు మరో అరుదైన గౌరవం

- చదువుకున్న కళాశాలకే ముఖ్య అతిథిగా హాజరు

విశాలాంధ్ర - అమలాపురం : రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్‌కు అరుదైన గౌరవం లభించింది. తమ కళాశాలలో చదువుకుని, మంత్రి హోదాలో కళాశాలలో జరిగే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రావడం అటు కళాశాల యాజమాన్యం ఇటు విద్యార్థిలోకంలో ఆనందానికి అవధులు లేకుండా పోయింది. వివరాల్లోకెళ్తే శనివారం అమలాపురం ఎస్‌కెబిఆర్ కళాశాలలో "చదువుల కోసం పని" ఆవిష్కరణ సభ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితులుగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్ హాజరయ్యారు. అమలాపురం ఎంపీ హరీశ్ మాధుర్, ఎమ్మెల్సీలు కుడుపూడి సూర్యనారాయణ రావు, బొమ్మి ఇజ్రాయిల్ కూడా హాజరయ్యారు. మంత్రి సుభాష్ కళాశాల ప్రాంగణంలో ప్రవేశించగానే మా కళాశాల పూర్వపు విద్యార్థి అంటూ విద్యార్థులు కేరింతలు కొడుతూ మంత్రి సుభాష్‌కు స్వాగతం చెబుతూ తమ టం దాన్ని వ్యక్తం చేశారు. మంత్రి సుభాష్ కళాశాలలో ఏర్పాటు చేసిన "చదువుల కోసం పని" శిలాఫలకాన్ని ఆవిష్క . సమావేశంలో మాట్లాడుతూ తాను చదువుకున్న కళాశాలకి మంత్రి హోదాలో రావటం, విద్యార్థులతో మమేకం అవ్వటం జీవితం లో మరపురాని అనుభూతిని మిగిల్చిందన్నారు. ఈ సంతోషం పది కాలాలు పదిలపరచు . విద్యార్థి దశ ప్రతి ఒక్కరి జీవితంలో మధురమైన క్షణాలని మంత్రి తన విద్యార్థి దశను జ్ఞాపకం చేసుకున్నారు. విద్యార్థులు అందరూ చక్కగా చదువుకుని ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉన్న రంగాల్లో ప్రావీణ్యం సంపాదించి ఉన్నత ఉద్యోగ అవకాశాలు పొందాలని సూచించారు. తల్లిదండ్రుల ఆశలను అడియాసలు చేయకుండా సమయాన్ని సద్వినియోగం చేసుకొని జీవిత కలలను సాకారం చేసుకోవాలని పిలుపునిచ్చారు. విద్యకు సంబంధించి ఏ కార్యక్రమం చేపట్టిన తన పూర్తి సహకారం అందిస్తానని మంత్రి సుభాష్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అమలాపురం ఎంపీ హరీష్ మాధుర్, ఎమ్మెల్సీలు కుడుపూడి సూర్యనారాయణ రావు, బొమ్మి ఇజ్రాయిల్, మాట్లాడుతూ ఒక ప్రణాళిక ద్వారా చదువుకొని అనుకున్న లక్ష్యాలను సాధించాలని కోరారు. కళాశాల కరస్పాండెంట్ ఎన్ సుబ్బరాజు, ప్రిన్సిపల్ ఎన్ శ్రీనివాస రావు, బంగార్రాజు, దత్తు, కామేశ్వరరావు సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమిద్దాం

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : శాస్త్రీయ విద్య సాధనకై, సమసమాజ స్థాపనే ధ్యేయంగా, ఆధిపత్య, అనువాద, విద్యకాషాయికరణను వ్యతిరేకించాలని విద్యార్థి అమరవీరుల వర్ధంతి పోస్టర్ ఆవిష్కరణ రాజమహేంద్రవరంలో జరిగింది. దీనిలో పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.భాను ప్రసాద్ మాట్లాడుతూ విద్యాలయాల్లో విద్యార్థుల సమస్యలు పరిష్కరించుటకై, సమాజంలో ఉన్న అసమానతలు తొలగిపోవాలని, సమ సమాజ స్థాపనకై అసువులు బాసిన విద్యార్థి అమరవీరులు కామ్రేడ్ జార్జి రెడ్డి, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్, శ్రీపాద శ్రీహరి, చేరాలు, కోలశంకర్ అని కొనియాడారు. ఉస్మానియా యూనివర్సిటీలో ప్రగతిశీల విద్యార్థి సంఘాన్ని ఏర్పాటు చేసిన కామ్రేడ్ జార్జిరెడ్డి మరణానంతరం జార్జిరెడ్డి వారసులుగా పీడీఎస్‌యూ స్థాపకుడు జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ అని తెలిపారు. విద్యార్థి అమరవీరుల స్ఫూర్తితో ప్రైవేటు,కార్పొరేట్ విద్యా వ్యాపారీకరణకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. విద్య, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. పాఠశాలల్లో, కళాశాలల్లో, యూని వర్సిటీలో, వసతి గృహాలలో నెలకొన్న సమస్యలు పరిష్కారంగా కావాలంటే పోరాటమే మార్గమన్నారు. స్కాలర్‌షిప్స్ రియంబర్స్మెంట్స్, ఫెలోషిప్స్ రావాలంటే అమరవీరుల స్ఫూర్తితో విద్యార్థి ఉద్యమాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ నగర కార్యదర్శి దినేష్ నాయకులు రోహిత్, వంశీ, కుశల్, పార్థసారధి తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

నేటి వరకు 780.700 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు: ఖరీఫ్ పంట కాలమునకు సంబంధించి ఈనెల 8వ తేదీ వరకు రూ.6.44 కోట్ల విలువైన 2793.680 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 333 మంది రైతుల వద్ద నుండి 39 రైతు సేవా కేంద్రాల ద్వారా కొనుగోలు చేసి సమీపములోను రైస్ మిల్లుకు తరలించామని జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి తెలిపారు.భీమడోలు మండలంలో ఆన్ లైన్ కొనుగులు ప్రక్రియ ప్రకారం నేటి వరకు రూ. 76 లక్షల విలువైన 330.440 మెట్రిక్ టన్నుల ధాన్యమును 37 మంది రైతుల వద్ద నుండి 9 రైతు సేవా కేంద్రాల ద్వారా కొనుగోలుచేయడం జరిగిందన్నారు.ఏలూరు జిల్లా మొత్తం బహిరంగ మార్కెట్ నందు కొనుగులు ప్రక్రియ ప్రకారం నేటి వరకు 780.700 మెట్రిక్ టన్నుల ధాన్యము లావాదేవీలు జరిగినది, ప్రత్యేకించి భీమడోలు మండలానికి సంబంధించి బహిరంగ మార్కెట్ నందు 78.500 మెట్రిక్ టన్నుల ధాన్యము సంబంధించి, రైతులు పంట పండించే సమయంలోనే రైతుల శ్రేయస్సు కొరకు సుమారు 41 లక్షల మంచి స్థితిలో ఉన్న గోనె సంచులు మిల్లర్ల చేత రైతు సేవా కేంద్రములకు పంపుటకు సిద్ధం చేశమన్నారు. ఈనెల 8వ వ తేది వరకు 21 లక్షల గోనె సంచులు ప్రాథమిక అగ్రికల్చర్ సహాయక సంఘాలు, డి సి యం ఏస్ ల గొడౌన్లలో ముందస్తుగా నిల్వ ఉంచి రైతులకు సరఫరా చేయుటకు ఏర్పాటు చేయుట జరిగినదన్నారు.ధాన్యమును రవాణా చేయుటకు 1280 లారీలను రిజిస్ట్రేషన్ చేయడం జరిగినదన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో రైతులకు ఎటువంటి సందేహములు ఉన్నావారి ఫిర్యాదులు చేయుట కొరకు జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్ (కంట్రోల్ రూమ్ నెంబర్లు 08812-230448, 7702003584,టోల్ ఫ్రీ 18004256453) ఏర్పాటు చేయడం జరిగినదని తెలిపారు. లావాదేవీలు జరిగినాయన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియకు

ఓటర్ల నమోదు పకడ్బందీగా చేయాలి

ఎం.ఎం పరిశీలకుడు నాయక్

విశాలాంధ్ర -భీమవరం: జిల్లాలో కొత్తగా ఓటర్ల నమోదు, సవరణల పక్రియను పకడ్బందీగా నిర్వహించాలని ఓటర్ల సంక్షిప్త సవరణ -2025 రోల్ అబ్జర్వర్, పశు సంవర్ధక, డైరీ డెవలప్మెంట్ శాఖల సెక్రటరీ ఎంఎం నాయక్ ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరంలో ఓటర్ల సంక్షిప్త సవరణ -2025 రోల్ అబ్జర్వర్, కలెక్టర్ జిల్లాలోని ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలతో సమావేశమై ఓటర్ల జాబితా సవరణపై సమీక్షించారు. తప్పులు లేని ఓటర్ల జాబితా రూపొందించే లక్ష్యంతో పగడ్బందీగా ఓటర్ల ప్రక్రియ్ చేయాలని తెలిపారు. ఈఆర్ఓలు బిఎల్ఓ లతో సమావేశాలు ఏర్పాటు చేసి ఓటర్ల జాబితా తయారీలో దిశా నిర్దేశం చేయాలన్నారు. ఓటర్ల జాబితా ప్రకటించే నాటికి తప్పులకు తావు లేకుండా ఉండాలన్నారు. ఓటర్ల నమోదుకు పెద్ద ఎత్తున స్వీప్ యాక్టివిటీస్ నిర్వహించాలన్నారు. 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదుకు ప్రత్యేక దృష్టి సారించాలని, దీనిలో భాగంగా కళాశాలలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించి విద్యార్థులు ఓటరుగా నమోదు చేసుకునేందుకు ప్రోత్సహించాలన్నారు. దీనిలో భాగంగా వచ్చే సంవత్సరం జనవరి 1వ తేదీ నాటికి 18 సంవత్సరాలు నిండిన పౌరులందరూ తప్పనిసరిగా తమ ఓటు ను ఓటర్ల జాబితాలో నమోదు చేసుకునేలా చూడాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 20 మండలాలు ఉండగా గణపవరం మండలం ఉంగుటూరు అసెంబ్లీ నియోజకవర్గం లో ఉందని తెలిపారు. జిల్లాలో ఏడు నియోజకవర్గాలు, ఒక పార్లమెంటరీ నియోజకవర్గ ఉందని, జిల్లాలోని 929 ప్రాంతాల్లో మొత్తం 1,461 పోలీస్ స్టేషన్లు ఉన్నాయని, ఏడుగురు ఈఆర్వోలు, 44 మంది ఏఈఆర్వోలు ఉన్నారని తెలిపారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు, ఈఆర్ఓలు నరసాపురం ఆర్డీఓ దాసిరాజు, భీమవరం ఆర్డీఓ ప్రవీణ్ కుమార్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్. వెంకటేశ్వరరావు, బిజెపి ప్రతినిధి కోమటి రవికుమార్, టిడిపి ప్రతినిధి , సిపిఎం ప్రతినిధి బి.బలరాం, బీఎస్పీ ప్రతినిధి మురాల రత్నరాజు, ఏఈఆర్వోలు జిల్లాలోని అన్ని మండలాల తహశీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ దేవాలయాలకు స్వయం ప్రతిపత్తి కల్పించాలి

విశాలాంధ్ర - కొత్తపేట : ఆంధ్రప్రదేశ్లో ఉన్న దేవాలయాలకు స్వయం ప్రతిపత్తిని కల్పించాలని ఆంధ్ర ప్రదేశ్ మానవీయ సంఘచాలక్ ఎన్ హరికుమార్ రెడ్డి కోరారు. విజయవాడలో జనవరి ఐదు 2025 హైందవ శంఖారావం భారీ బహిరంగ సభ హిందూ బంధులారా లక్షలాదిగా తరలివచ్చి కార్యక్రమం జయప్రదం చేయాలని కోరారు. ఈ సందర్భంగా కొత్తపేట శిల్పి వడియార్ స్వగృహం వద్ద కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వతంత్రాన్ని పొంది 77 సంవత్సరాల పూర్తయిన హిందువులకు మాత్రం తమ దేవాలయాల తామునిర్వహించుకుని స్వతంత్రత నేటికి రాలేదు హిందూ దేవాలయాలను ప్రభుత్వ నియంత్రణ నుండి విముక్తి చేసి స్వయం ప్రతిపత్తి కలిగిన ఒక ఉత్తమ ధార్మిక వ్యవస్థ అప్పగిస్తూ వెంటనే చట్ట సవరణ చేయాలని విశ్వహిందూ పరిషత్ ఒక జాతీయ ఉద్యమానికి శ్రీకారం చుట్టింది.

బ్రాందీ షాపు తొలగించాలని ఫిర్యాదు

-సిఐ విచారణ - అవాస్తవ నివేదికపై ఫిర్యాది ఆవేదన

విశాలాంధ్ర - కాట్రేనికోన : కాట్రేనికోన గేటు సెంటర్లో పౌర జీవనానికి అసౌకర్యం కలిగేలా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కొత్తగా ఏర్పాటు చేసిన మద్యం షాపును ఇక్కడి నుంచి తొలగించాలని కముజు రాంబాబు మరికొందరు స్థానికులు స్పందనలో జిల్లా కలెక్టర్‌కు చేసిన ఫిర్యాదు పై ముమ్మిడివరం సిఐ ఎం మోహన్ కుమార్ విచారణ చేపట్టారు. స్థానిక ఎస్సై అవినాష్‌ను వెంటపెట్టుకుని గేటు సెంటర్లో షాపు వద్దకు చేరుకున్న సిఐ అక్కడ మద్యం అమ్మకాలను పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానికులు బ్రాందీ షాపు వల్ల తీవ్ర అసౌకర్యంగా ఉందని, ఇక్కడ కుటుంబాలు జీవించడానికి తాగుబోతులతో ఇబ్బందిగా ఉందని, మహిళలు, పిల్లలకు రక్షణ లేకుండా పోయిందని సిఐకు వివరించారు. అయితే ఇక్కడ షాపు వల్ల ఇబ్బంది ఉన్నా తాము ప్రభుత్వ లైసెన్స్ షాపును మార్చలేమని ఈ సమస్యపై జిల్లా కలెక్టర్కు నివేదిస్తామని ఆయన చెప్పారు. ఇదిలా ఉండగా కలెక్టర్కు నివేదించిన రిపోర్టులో కాట్రేనికోన ఎస్సై అవాస్తవాలు పేర్కొన్నారని ఫిర్యాదు రాంబాబు తదితరులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోరాటం చేస్తామని హెచ్చరించారు.